సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
గురువారం 1 ఫిబ్రవరి 2024 : పేజీలు 9

# హైదరాబాద్ సిపి సంచల నిర్ణయం

## నగరంలో 53 మంది ఇన్స్పెక్టర్ల బదిలీలు



- పారదర్శక పాలనకు హైదరాబాద్ సిపి శ్రీకారం
- హైదరాబాద్ చరిత్రలో సరికొత్త ఘట్టం
- గతంలో మరెన్నడూ లేని విధంగా బదిలీలు
- నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి

సిటీబ్యూరో,మేజర్న్యూస్ఃనగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి హైదరాబాద్ నగర పోలీస్ కమీషరేట్ విభాగంలో ఏకంగా 53 మంది ఇన్స్పెక్టర్ల బదిలీకి శ్రీకారంచుట్టారు. బదిలీ అయిన వివరాలు ఇలా ఉన్నాయి. సెక్రెటరియేట్ ఇన్స్పెక్టర్గానునన దోమాట డేబోరాను,ఎమెయిన్ పి.సి.ఆర్.కు,సి.సి.ఎస్.లో విధులు నిర్వహిస్తున్న మీసాల అప్పల నాయుడును సెక్రెటరియేట్ ఇన్స్పెక్టర్గా,చిలకలగూడ పి.ఎస్.లో విధులు నిర్వహిస్తున్న సరికొండ మట్టం రాజును,సైబర్ క్రైమ్స్కు అటాచ్ చేశారు. ఎంజడ్-2లో విధులు నిర్వహిస్తున్న పి. ప్రవీణ్ను,చిలకలగూడ పి.ఎస్.కు,లాలాగూడలో విధులు నిర్వహిస్తున్న కొక్కు మధులతను,సైబర్ క్రైమ్స్కు,సైబర్ క్రైమ్స్లో విధులు నిర్వహిస్తున్న పల్లే పద్మను లాలాగూడ పి.ఎస్.కు,కాలాపత్తర్లో విధులు నిర్వహిస్తున్న పంచద డాలి నాయుడును,సౌత్ జోన్ టాస్క్ఫోర్స్కు, బహదూర్ పురాలో డి.ఐ.గా విధులు నిర్వహిస్తున్న నార్ల శ్రీశైలంను,కాలపత్తర్కు,మాదన్నపేట్లో విదులు నిర్వహిస్తున్న కొరాణి సునీల్ను,ఎస్.బి.కి అటాచ్ చేశారు. మధురానగర్లో విధులు నిర్వహిస్తున్న బూరుగు శ్రీనివాస్ను,మాదన్నపేట్కు,వి.ఆర్.లో విధులు నిర్వహిస్తున్న శిగా మల్లేష్ను,టాస్క్ఫోర్స్కు అటాచ్ చేశారు. టాస్క్ఫోర్స్ సౌత్-ఈస్ట్ జోన్లో విధులు నిర్వహిస్తున్న శ్రీరామ్ సైదాబాబును,ఐ.ఎస్. సదన్కు,ఎస్.ఆర్.నగర్లో విధులు నిర్వహిస్తున్న పైడి వెంకట రమణ ప్రసాద్రావును,కార్లోని సి.టి.సి.కి బదిలీ చేశారు. బంజారహిల్స్లో విధులు నిర్వహిస్తున్న పోలిశెట్టి సతీష్ను,ఎస్.ఆర్.నగర్కు,ఐ.టి. సెల్లో విధులు నిర్వహిస్తున్న కె.ఎం.రాఘవేంద్రను బంజారహిల్స్ పి.ఎస్.కు,ఆసిఫ్నగర్లో డి.ఐ.గా విధులు నిర్వహిస్తున్న దామేరా వేంకటేశ్వర్లును,ఐ.టి.సెల్కు అటాచ్ చేశారు. సి.సి.ఎస్.లో విధులు నిర్వహిస్తున్న శ్రీరాం గురుస్వామిని,ఎస్.బి.కి అటాచ్ చేశారు. మిగతా 2లో

# రాష్ట్రం కుత్బుల్లాపూర్ వైపు చూసేలా చేశారు





### ఎమ్మెల్యే కేపీ.వివేకానంద

కుత్బుల్లాపూర్ మేజర్ న్యూస్ : గత పదేళ్ల కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమాన్ని ఆశీర్వదిస్తూ ప్రజల కోసం పనిచేసే నాయకుడే మాకు కావాలంటూ 85, 576 ఓట్ల మెజారిటీతో నన్ను గెలిపించి నేడు రాష్ట్రం మొత్తం కుత్బుల్లాపూర్ వైపు చూసే విధంగా చేసిన కుత్బుల్లాపూర్ ప్రజలకు, దూలపల్లి ప్రజలకు నేను ఎల్లవేళలా కృతజ్ఞతడనై ఉంటానని ఎమ్మెల్యే కేపి వివేకానంద పేర్కొన్నారు. బుధవారం కొంపల్లి మున్సిపాలిటీ పరిధి హనుమాన్ టెంపుల్ కాలనీ, సాయి నగర్ కాలనీ, అయ్యప్ప కాలనీ, గంగస్థాన్ ప్రాంతాలలో 18వ రోజు కృతజ్ఞతయాత్ర కొనసాగి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ ఏకపక్ష తీర్పుతో తనకు అపూర్వ విజయాన్ని అందించిన కుత్బుల్లాపూర్ ప్రజలకు ధన్యవాదాలు తెలిపేందుకు ఈ యాత్ర ప్రారంభించామని తెలిపారు. మీరు నాపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా నియోజకవర్గ అభివృాఎద్ధికి నిరంతరం కృాఎషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, వైస్ చైర్మన్ గంగయ్య నాయక్, టిఆర్ఎస్ పార్టీ కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, కౌన్సిలర్లు , మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సంక్షేమ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సౌకర్యార్థమే కమ్యూనిటీ హాల్ : ఎమ్మెల్యే తలసాని



సనత్నగర్, మేజర్న్యూస్: పేద, మధ్య తరగతి ప్రజల సౌకర్యార్థమే ఎస్ఆర్ నగర్లో అత్యాధునిక కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపట్టినట్లు మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ వెల్లడించారు. బుధవారం ఆయన ఎస్ఆర్ నగర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను పరిశీలించారు. డబుల్ సెల్లార్, జీ ప్లస్ ఒన్ విధానంలో సుమారు 11.92 కోట్ల రూపాయల వ్యయంతో పనులు చేపట్టినట్లు వివరించారు. కానీ పెరిగిన ధరల దృష్ట్యా 12.96 కోట్ల రూపాయలను ఇప్పటి వరకు ఖర్చు చేసినట్లు చెప్పారు. డబుల్ సెల్లార్ పార్కింగ్ కోసం, గ్రౌండ్ ఫ్లోర్ లో ఫంక్షన్ హాల్, ఫస్ట్ ఫ్లోర్లో డైనింగ్ హాల్ ఉండే విధంగా డిజైన్ చేసి నిర్మించినట్లు చెప్పారు. మిగతా 2లో


# అనుమతుల్లేని ఆకాశహర్మ్యాలు

- రెసిడెన్షియల్ పర్మిషన్తో కమర్షియల్ నిర్మాణాలు
- ఎల్ఐజీ, ఎంఐజీలో 7 అంతస్థుల నిర్మాణాలు
- హౌజింగ్ బోర్డులో టీపీఎస్-బీఆర్ఎస్ లీడర్ల అక్రమ దందా
- అక్రమ నిర్మాణాల దందాకు నూతన జోనల్ కమిషనర్ అడ్డుకట్ట వేసేనా..?



కూకట్పల్లి,మేజర్ న్యూస్ :ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హైదరాబాద్లోని కూకట్పల్లి కేంద్రంగా కూకట్పల్లి హౌజింగ్బోర్డు పేరుతో మొత్తం 15 వెంచర్లను నిర్మించింది. హౌజింగ్ బోర్డు శాఖ ఏర్పాటుచేసిన వెంచర్లు పూర్తిగా రెసిడెన్షియల్ జోన్ పరిధిలోకే వస్తాయి. కాని ఇక్కడి రాజకీయం కారణంగా సంపాదనే ధ్యేయంగా లోకల్ లీడర్లు, మున్సిపల్ టౌన్ప్లానింగ్లో పనిచేస్తున్న అధికార గణం కుమ్మక్కై రెసిడెన్షియల్ జోన్ను అనధికారికంగా కమర్షియల్జోన్గా మార్చేసింది. మిగతా 2లో

# అనుమతుల్లేని ఆకాశహార్మ్యాలు



**మొదటిపేజీ తరువాయి...** నిబంధనలను కాలరాస్తు అక్రమంగా నిర్మిస్తున్న కమర్షియల్ నిర్మాణాలతో లీడర్లు–టౌన్‌ప్లానింగ్‌లో అవినీతి అధికారులు ఇష్టారాజ్యంగా సంపాదనకు ఎగపడ్డారు. ఫలితంగా హౌజింగ్‌బోర్డు వెంచర్‌లోని ఆయా కాలనీల్లోని ఎల్‌ఐజీ, ఎంఐజీ నిర్మాణాల్లో అనుమతుల్లేని ఆకాశహార్మ్యాలు అంటే ఏకంగా 7 అంతస్థుల వరకు నిబందలనకు విరుద్ధంగా ఇళ్ల నిర్మాణం జరుగుతుంది. ఇక కింది భాగంలోని గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోరులో కమర్షియల్ నిర్మాణాలు, ఒక్కో అక్రమ నిర్మాణం పూర్తిగా కమర్షియల్ భవనంగా రూపుదిద్దుకుని కాసుల వర్షం కురిపిస్తుంది. నిబందనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాల పై నూతనంగా బాధ్యతలు చేపట్టిన జోనల్ కమిషనర్ దృాష్టిసారించి హౌజింగ్‌బోర్డు పై పూర్తి విచారణ చేసి అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేసి భవిష్యత్తులో అక్రమ నిర్మాణాలు చోటుచేసుకోకుండా చర్యలు తీసుకోవాలని సర్వత్రా డిమాండ్ వ్యక్తం చేస్తున్నారు.

కూకట్‌పల్లి హౌజింగ్‌బోర్డు కాలనీ అక్రమ నిర్మాణాలకు అడ్డాగా మారింది. ఈ కాలనీలో అనువణువునా అక్రమ నిర్మాణాలు చోటుచేసుకుంటున్నాయి. నిబందలను కాలరాస్తూ ఇష్టారాజ్యంగా నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాల కారణంగా స్థానికంగా అనేక సమస్యలు సృాష్టించబడుతున్నాయి. 111 గజాల్లోని ఎల్‌ఐజీ, 311 గజాల్లోని ఎంఐజీల్లో విచ్చలవిడిగా ఆకాశహార్మ్యాలు నిర్మిస్తున్నారు. నిబంధనల ప్రకారం ఎల్‌ఐజీ గృాహాలకు జీ ప్లస్ 1, ఎంఐజీ గృాహాలకు జీ ప్లస్ 3 అనుమతులు మాత్రమే రావాలి. కాని అక్రమార్కులు నిబంధనలకు కాలరాస్తూ నచ్చినంటూ తామే రాజ్యంగం నిర్మిస్తున్నట్లు తామే చట్టాలను రచించినట్లు పేకమేడలను నిర్మిస్తూ అందినకాడికి దండుకుంటున్నారు. లంచాలు ఎరవేసి మమ్మల్ని ఎవరూ అపలేరనే ధీమాతో అడ్డగోలు అక్రమ నిర్మాణాలను నిర్మిస్తున్నారు. ఇదంతా లోకల్ లీడర్ల ఆశీర్వాదంతో అక్రమ సంపాదనలకు అలవాటుపడ్డ అధికారులే అక్రమ నిర్మాణాల దందాకు సూత్రధారులు, పాత్రధారులని తెలుస్తుంది. అడ్డగోలుగా నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాల పై కూకట్‌పల్లి జోనల్ కమిషనర్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన అభిలాషఅభినవ్ చర్యలు తీసుకోవాలని సర్వత్రా డిమాండ్ చేస్తున్నారు.

**★కాలం చెల్లిన అనుమతులతోనే ఇంకా నిర్మాణాలు★**

కాలం చెల్లిన బీపీఎస్ అనుమతులతో ఇంకా కూకట్‌పల్లి జోనల్ పరిధిలో అక్రమ నిర్మాణాలు నిర్మిస్తున్నారు. ఉమ్మడి రాష్ట్ర సీఎంగా పనిచేసిన డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హాయాంలో అప్పటి ప్రభుత్వం బిల్డింగ్ పీనలైజేషన్ స్కీంను ప్రవేశపెట్టింది. అప్పటి ప్రభుత్వ హాయాంలో విచ్చలవిడిగా ఖాళీ స్థలాల్లో సైతం బీపీఎస్ అనుమతులు పొంది ఇప్పటికీ అక్రమ నిర్మాణాలను నిర్మిస్తున్నారు. 2009 నాటి బీపీఎస్ పథకాన్ని అడ్డుపెట్టుకుని కూకట్‌పల్లి జోనల్ పరిధిలో ఇంకా అక్రమ నిర్మాణాలు నిర్మిస్తూనే ఉన్నారు. వీటి పై పర్యవేక్షణ, నియంత్రణ కొరవడటంతో ఇష్టారాజ్యంగా నిర్మాణదారులు అడ్డదారులు తొక్కి పైరవీలతో మనీ మేనేజ్‌మెంట్ పాలసీ ద్వారా లోకల్ లీడర్ల ఆశీర్వాదం, టౌన్‌ప్లానింగ్‌లో అవినీతి అధికారుల అండదండలతో అక్రమ నిర్మాణాలను ఎడాపెడా నిర్మిస్తున్నారు. బీపీఎస్ అక్రమ నిర్మాణాల పై మున్సిపల్ ఉన్నతాధికారులు ఉక్కుపాదం మోపితోనే భవిష్యత్తులో ఇలాంటి అక్రమ నిర్మాణాలు చోటుచేసుకోవని ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

**★పార్కింగ్ కానరాదు.. నిత్యం ట్రాఫిక్ కష్టాలే★**

కూకట్‌పల్లి హౌజింగ్‌బోర్డు కాలనీ మొత్తం రెసిడెన్షియల్ జోనే.. కాని ఇక్కడ నిర్మించే నిర్మాణాలు మాత్రం పూర్తిగా కమర్షియల్.. రెసిడెన్షియల్ జోన్‌లో కమర్షియల్ నిర్మాణాలు ఏలా నిర్మిస్తున్నారో మున్సిపల్ టౌన్‌ప్లానింగ్ అధికారులకే తెలియాలి. నిబందనలకు పూర్తి విరుద్ధంగా అనుమతులకు మించి అదనవు అంతస్థులు, రెసిడెన్షియల్ జోన్‌లో కమర్షియల్ నిర్మాణాలు నిర్మించడం పూర్తిగా ఇక్కడి వాసులకే చెల్లింది. బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన గల్లి లీడర్ల సహకారంతో అవినీతి మున్సిపల్ టౌన్‌ప్లానింగ్ అధికారుల మద్ధతుతో పూర్తిగా అక్రమ నిర్మాణాలు నిర్మిస్తున్నారు. ఒక్కో అక్రమ నిర్మాణాల్లో ఏకంగా 6, 7 అంతస్థులు నిర్మిస్తూ అందినకాడికి దోచుకుంటున్నారు. నిబందనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న 6, 7 అంతస్థుల్లో ఎలాంటి పార్కింగ్ సదుపాయం లేకండా నిర్మిస్తున్నారు. ఫలితంగా పార్కింగ్ కొరవడటంతో అక్రమ నిర్మాణాలు చోటుచేసుకుంటున్న ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్య నెలకొంటుంది. ఇదే కాకుండా డ్రైనేజీ, రోడ్లు ఓ తలనొప్పిగా మారుతుంది. కమర్షియల్ నిర్మాణాల కారణంగా ఆయా ప్రాంతాల్లో డ్రైనేజీ పూర్తిగా బ్లాక్ కావడం, పొంగిపొర్లడాలు నిత్యకృాఎత్యంగా మారుతున్నాయి. ఇక కమర్షియల్ నిర్మాణాల్లో



పార్కింగ్ సదుపాయం లేకపోవడం కారణంగా ఆయా వాణిజ్య కార్యకలాపాల కోసం సంబంధిత కమర్షియల్ నిర్మాణాల వద్దకు వచ్చే వాహనాలు రోడ్ల పైనే పార్కింగ్ చేస్తుండటంతో ఆయా ప్రాంతాల్లో నిత్యం ట్రాఫిక్ సమస్య నెలకొంటుంది.

**★గల్లి లీడర్లకు, టీపీఎస్‌లకు కాసుల వర్షం కురిపిస్తున్న అక్రమ నిర్మాణాలు★**

కూకట్‌పల్లి హౌజింగ్ బోర్డు కాలనీలో బీఆర్‌ఎస్ లీడర్లు, టౌన్‌ప్లానింగ్ అధికారులు గూడుపుఠాణిగా మారి అవినీతి అక్రమ నిర్మాణాల దందాకు తెరలేపారు. తొమ్మిదన్నర సంవత్సరాల బీఆర్‌ఎస్ పాలనలో ఇక్కడి లీడర్లు ఏకంగా కోట్లకు పడుగలెత్తారు. మున్సిపల్ టౌన్‌ప్లానింగ్‌లోని అవినీతి అధికారుల సహకారంతో స్థానికంగా అక్రమ నిర్మాణాలను స్వయంగా బీఆర్‌ఎస్ లీడర్లే దగ్గరుండి నిర్మించి ఈగవాలకుండా వాటి నిర్మాణం పూర్తిచేయించి ఓ దందాను నిర్వహిస్తున్నారు. ఫలితంగా రెసిడెన్షియల్ జోన్ అయిన కూకట్‌పల్లి హౌజింగ్‌బోర్డు ప్రస్తుతం అనధికార కమర్షియల్ జోన్‌గా మారింది. దీనికంతటికి బీఆర్ ఎస్ లీడర్లు, అవినీతి సామ్రాట్‌లైన మున్సిపల్ టీపీఎస్ అధికారులేనని సర్వత్రా ఆరోపణలు గుప్తిస్తున్నారు. ఇప్పటికైనా జీహెచ్‌ఎంసీ గ్రేటర్ బాస్ రోనాల్డ్ రోస్ కూకట్‌పల్లి జోనల్ పరిధిలోని హౌజింగ్‌బోర్డు కాలనీ పై నజర్ కేంద్రీకరించి బీపీఎస్ నిర్మాణాలు, ఆకాశహార్మ్యాల పై విచారణ జరిపి అక్రమ నిర్మాణాలను పూర్తిగా నేలమట్టం చేసి అక్రమ నిర్మాణాలకు సహకరిస్తున్న బీఆర్ ఎస్ లీడర్ల పై కేసులు నమోదుచేసి జైళ్లలో పెట్టాలని అదేవిధంగా దగ్గరుండి అక్రమ నిర్మాణాలకు ఉతం ఇస్తున్న టీపీఎస్ అధికారులను ఇక్కడి నుండి తప్పించాలని సర్వత్రా డిమాండ్ చేస్తున్నారు.

# సిట్రోయెన్ సరికొత్త సీ3 ఎయిర్‌క్రాస్ ఆటోమేటిక్ ప్రారంభం

హైదరాబాద్, మేజర్‌న్యూస్: ప్రఖ్యాత ఫ్రెంచ్ వాహన తయారీ సంస్థ సిట్రోయన్ తన సీ3 ఎయిర్‌క్రాస్ ఆటోమేటిక్ (ఏటీ)ని రూ. 12,84,800 (ఎక్స్–షోరూమ్) ఉత్తేజకరమైన ప్రారంభ ధర వద్ద ఆవిష్కరించింది. ఇది అత్యంత బడ్జెట్ స్నేహపూర్వక ఆటోమేటిక్డ్–సైజ్‌గా నిలిచింది. భారతదేశంలో ఎస్‌యువి స్థానిక వినియోగదారులు, ప్రాంతీయ బృందాలతో సన్నిహితంగా సహకరిస్తూ, సీ3 ఎయిర్‌క్రాస్ ఎస్‌యువి ఆటోమేటిక్ భారత దేశంలో అభివృద్ధి చేయబడింది. మాన్యువల్ గేర్ సెలెక్టెడ్ మోడ్‌తో అధిక పనితీరుగల టార్క్ కన్వర్టర్ 6–స్పీడ్‌ఏటీని కలిగి ఉంది. సీ3 ఎయిర్‌క్రాస్ ఎస్‌యువి ఏటీ భారతదేశం అత్యంత ప్రాప్యత, 4 మీటర్ల కంటే తక్కువ ధర కలిగిన ఆటోమేటిక్ ఎస్‌యువిగా ఉద్భవించింది. దాని పనితీరును మెరుగుపరుస్తూ, ఆటోమేటిక్ వేరియెంట్ ఆకట్టుకునే 205 ఎన్ఎం టార్క్‌ను అందిస్తుంది.

# హైదరాబాద్ సిపి సంచల నిర్ణయం

## నగరంలో 53 మంది ఇన్స్పెక్టర్ల బదిలీలు

**మొదటిపేజీ తరువాయి...** రాంగోపాల్ పేట్‌లో విధులు నిర్వహిస్తున్న గండే లింగేశ్వర్‌రావును, ఖైరతాబాద్ డి.ఐ.గా,నల్లకుంట ట్రాఫిక్ పి.ఎస్.లో విధులు నిర్వహిస్తున్న గక్కుల నాగరాజును,రాంగోపాల్‌పేట్‌కు,సి.సి.ఎస్.లో విధులు నిర్వహిస్తున్న దొంగారి రాంబాబును,నల్లకుంట ట్రాఫిక్ పి.ఎస్.కు బదిలీ చేశారు. వి.ఆర్.లో విధులు నిర్వహిస్తున్న బండారి శోబన్‌ను,పంజాగుట్ట పి.ఎస్.కు,గాంధీనగర్‌లో విధులు నిర్వహిస్తున్న నునావత్ రవిని,ముషీరాబాద్ పి.ఎస్.కు బదిలీ చేశారు. ఎం.జడ్–2లో విధులు నిర్వహిస్తున్న డి.కె. మహేశ్వర్‌రావును, గాంధీనగర్ పి.ఎస్.కు,తిరుమలగిరిలో విధులు నిర్వహిస్తున్న ఏదులా శేఖర్‌ను,టాస్క్‌ఫోర్స్‌కు,బోరబండలో విధులు నిర్వహిస్తున్న సుంకరి విజయ్‌ను,తిరుమలగిరి పి.ఎస్.కు బదిలీ చేశారు. ఎం.జడ్–2లో విధులు నిర్వహిస్తున్న కె. ఆదిరెడ్డిని,బోరబండ పి.ఎస్.కు, బహద్దూర్‌పురాలో విధులు నిర్వహిస్తున్న దుబ్బ అనిల్‌కుమార్‌ను, సర్వీసెస్ సరెండర్డ్ టు ఐజిపి ఎంజడ్–2కు,ఎస్.బి.లో విధులు నిర్వహిస్తున్న మహ్మద్ హబీబుద్దీన్‌ను,బహద్దూర్‌పురాకు,ఖైరతాబాద్‌లో విధులు నిర్వహిస్తున్న వాదిత్య బాలగోపాల్‌ను,ఎస్.బి.కి బదిలీ చేశారు. ఎస్.బి.లో విధులు నిర్వహిస్తున్న శీలంపల్లి రాజశేఖర్‌ను,ఖైరతాబాద్ పి.ఎస్.కు,సైఫాబాద్‌లో విధులు నిర్వహిస్తున్న పట్లోళ్ళ లక్ష్మికాంత్‌రెడ్డిని,బహద్దూర్‌పురా డి.ఐ.గా,ఎం.జడ్–2లో విధులు నిర్వహిస్తున్న పి. రాఘువేందర్‌ను,సైఫాబాద్‌కు,అఫ్జల్‌గంజ్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్. సంతోషంను ట్రాఫిక్ విభాగానికి బదిలీ చేశారు. సైబర్ క్రైమ్స్‌లో విధులు నిర్వహిస్తున్న కిలపర్తి హరిభూషన్‌రావును అఫ్జల్‌గంజ్‌కు, మారెడ్‌పల్లిలో విధులు నిర్వహిస్తున్న గొల్ల తిమ్మప్పను,డి.ఐ.ఓ.యు.పి.ఎస్.కు బదిలీ చేశారు. ఓ.యు.లో డి.ఐ.గా విధులు నిర్వహిస్తున్న డొంగరి శ్రీనివాస్‌ను,మారెడ్‌పల్లికి,ఖైరతాబాద్‌లో డి.ఐ.గా విధులు నిర్వహిస్తున్న పగోరి ధర్మారావును,ట్రాఫిక్ బ్రాంచ్ (డిసిపి–ట్రాఫిక్–1)కు బదిలీ చేశారు. ఫిల్మ్‌నగర్ డి.ఐ.గా విధులు నిర్వహిస్తున్న కలాల్ రమేష్ గౌడ్‌ను, చిలకలగూడ డి.ఐ.గా,జూబ్లీహిల్స్‌లో విధులు నిర్వహిస్తున్న పట్లూరి రవీంద్ర ప్రసాద్‌ను,సర్వీసెస్ సరేండర్డ్ టు ఐజిపి ఎంజడ్–2కి బదిలీ చేశారు. ఐ.సి.సి.సి.లో విధులు నిర్వహిస్తున్న కె.వేంకటేశ్వర్‌రెడ్డిని జూబ్లీహిల్స్ పి.ఎస్‌కు,బేగంపేట్‌లో విధులు నిర్వహిస్తున్న జుత్తు భాస్కర్‌ను,మారెడ్‌పల్లి పి.ఎస్.కు,మారెడ్‌పల్లి ట్రాఫిక్‌లో విధులు నిర్వహిస్తున్న చిర్రా రామయ్యను,బేగంపేట్ పి.ఎస్.కు,గుడిమల్కాపూర్‌లో విధులు నిర్వహిస్తున్న ముజీబ్ ఉర్ రహమాన్ షేఖ్‌ను,ఎస్.బి.కి అటాచ్ చేశారు. ఎంజడ్–2లో విధులు నిర్వహిస్తున్న బైరి రాజును,గుడిమల్కాపూర్ పి.ఎస్.కు,మెయిన్ పి.సి.ఆర్.లో విధులు నిర్వహిస్తున్న ఎన్.తిరుపతి రాజును, విఆర్ (అటాచ్‌డ్ టు అడిషనల్ సి.పి. లా అండ్ ఆర్డర్)కు,మాసబ్‌ట్యాంకులో విధులు నిర్వహిస్తున్న సాముల కోటేశ్వర్‌రావును, ట్రాఫిక్ విభాగంలోకి, సైబర్ క్రైమ్స్‌లో విధులు నిర్వహిస్తున్న చందా గంగాధర్ రావును,మాసబ్‌ట్యాంక్‌కు,ఎం.జడ్–2లో విధులు నిర్వహిస్తున్న మేకల శ్రీనివాసులను,ఫిల్మ్‌నగర్‌కు,ఫిల్మ్‌నగర్‌లో విధులు నిర్వహిస్తున్న మొర్లా గురు శివ రామకృష్ణను, సర్వీసెస్ సరేందర్డ్ టు ఐజిపి ఎంజ్–2కు బదిలీ చేశారు. టాస్క్‌ఫోర్స్ సౌత్ వెస్ట్‌లో విధులు నిర్వహిస్తున్న కటుకూరి శ్రీనివాస్‌ను,అటాచ్‌డ్ టు హెచ్ఎన్‌ఈడబ్ల్యుకు,వెయింటింగ్‌లోనున్న చుక్కాపల్లి పరశురాంను, టాస్క్‌ఫోర్స్ సౌత్ వెస్ట్ జోన్‌కు,చిలకలగూడలో డి.ఐ.గా విధులు నిర్వహిస్తున్న తేజావత్ శ్రీశైలం నాయక్‌ను,సర్వీసెస్ సరేండర్డ్ టు ఐజిపి ఎంజడ్–2 విభాగానికి బదిలీ చేయడం జరిగిందని నగర పోలీస్ కమీషర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి జారీ చేసిన ప్రకటనలో తెలిపారు.

## ప్రజల సౌకర్యార్థమే కమ్యూనిటీ హాల్ : ఎమ్మెల్యే తలసాని

**మొదటిపేజీ తరువాయి...** కరోనా కారణంగా నిర్మాణ పనులలో జాప్యం జరిగిందని తెలిపారు. నిధుల కొరత కారణంగా నిర్మాణ పనులు నిలిపివేయాల్సి వచ్చిందని అధికారులు ఆయనకు తెలిపారు. ఇంకా ఎలెక్ట్రికల్, శానిటేషన్, పెయింటింగ్ తదితర పనులు మాత్రమే మిగిలి ఉన్నాయని అధికారులు తెలిపారు. అదనపు నిధులు మంజూరైతేనే పెండింగ్ పనులను పూర్తి చేసేందుకు సాధ్యమవుతుందని అధికారులు వివరించారు. భవన నిర్మాణ పనులు పూర్తి చేసేందుకు అవసరమైన అదనపు నిధులు మంజూరుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ కార్పొరేషన్ డిఇ రాధాకృష్ణ, మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, ఇఇ ఇందిర, వాటర్ వర్క్స్ జిఎం హరిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లన్న స్వామి మైళలు..

మణికొండ, మేజర్ న్యూస్ (జనవరి 31): మణికొండ మున్సిపల్‌లోని బీరప్ప దేవాలయంలో సోమవారం మల్లన్న స్వామి మైళలు తీయడం జరిగింది. ఈ సందర్భంగా బీరప్ప మల్లన్న దేవాలయం కమిటి కురుమ సంఘం వారు మాట్లాడుతూ ఫిబ్రవరి 11వ తేదిన శ్రీ మణికొండ మల్లన్న స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా జరుగుతుందని ప్రతి ఒక్కరు పాల్గొని దర్శన భాగ్యం చేసుకొవాలని అన్నారు. ఈ సందర్భంగా నేడు మైళలు తీయడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీపురం కాలనీ అధ్యక్షులుగా ముత్యంరావు

### కార్పోరేటర్ లచ్చిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన కమిటి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని శ్రీపురం కాలనీ సంక్షేమ సంఘం నూతన కమిటి నియామకం జరిగింది. సంక్షేమ సంఘం అధ్యక్షులుగా ముత్యంరావు, ప్రధాన కార్యదర్శిగా నారాయణరెడ్డి, ఉపాధ్యక్షులుగా రాంరెడ్డి, దామోదర్‌రావు, కోశాధికారిగా పాండురంగం, సంయుక్త కార్యదర్శిగా అరవింద్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రావు, కార్యనిర్వాహక కార్యదర్శులుగా సూర్యవర్ధన్‌రెడ్డి, బాలక్రిష్ణ, కార్యవర్గ సభ్యులుగా యాదయ్య యాదవ్, రమేష్, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రావు, నాగరాజు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కాలనీ సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు బుధవారం కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి కాలనీ సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ నూతన కమిటి సభ్యులను సన్మానించి కాలనీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా కార్పోరేటర్ హామీ ఇచ్చారు.

### హ్యాట్రిక్ విజయానికి దోహదపడిన వారికి కృతజ్ఞతలు : ఎమ్మెల్యే వివేకానంద



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ప్రజాసేవయే పరమావధిగా భావించి, ప్రజా జీవితంలో ఉంటూ మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిపించి తనకు మద్దతుగా నిలిచిన ప్రతీ ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. బుధవారం ఎమ్మెల్యే కేపీ వివేకానందను 17వ డివిజన్ కార్పొరేటర్ ఆగం రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో కృష్ణజ హిల్స్ కాలనీ వాసులు మర్యాద పూర్వకంగా కలసారు. ఈ సందర్భంగా వారి కాలనీ సమస్యలను తెలియపరిచారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా నిత్యం ప్రజలమధ్య ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి అలుపెరగని యోధుడిగా పనిచేస్థానానికి అన్నారు. ఈ కార్యక్రమంలో రాంబాబు, శరత్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వయం ఉపాధి రంగాల్లో రాణించాలి : ఎమ్మెల్యే కేపీ.వివేకానంద



కొంపల్లి మేజర్ న్యూస్ : యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూస్తూ సమయాన్ని వృథా చేసుకోకుండా స్వయం ఉపాధి రంగాలపై దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే కేపీ.వివేకానంద సూచించారు. బుధవారం కొంపల్లి మున్సిపాలిటీ పరిధి దూలపల్లిలో మనోజ్ కుమార్ వారి మిత్రబృందం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన వారాహి హెయిర్ అండ్ బ్యూటీ సెలూన్ ను ఎమ్మెల్యే కేపీ వివేకానంద ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలకు చెందిన నిరుద్యోగ యువతీ, యువకులకు గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బీసీ బంధు పథకం ద్వారా ఈ షాపును ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమైన విషయమని అన్నారు. నిరుద్యోగ యువతీ యువకులు తమ కాళ్లపై తాము నిలబడేందుకు స్వయం ఉపాధిని ఎంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, గంగయ్య నాయక్, కౌన్సిలర్లు దప్పు కిరణ్, శివకుమార్ గౌడ్, దూలపల్లి పాక్స్ డైరెక్టర్ బూర్గుబావి సత్యనారాయణ, మాజీ డైరెక్టర్ నవీన్ గుప్త, దూలపల్లి మాజీ సర్పంచ్ చింతల దేవేందర్ యాదవ్, సుధాకర్, మహేష్, అభిషేక్, తదితరులు పాల్గొన్నారు.

## శివ స్వాములకు ముద్దగౌని సతీష్‌కుమార్ వితరణ

### నిత్యావసర సరుకులు అందజేసిన ముద్దగౌని



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃమంచి సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు తమ వంతుగా సేవా కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసర ం ఉందని తద్వారా శాంతి సమాజం కోసం కృషి చేయాలని ఆధ్యాత్మిక వేత్త, సామాజిక సేవకులు, శ్రీ మల్లికార్జున భక్త సమాజం అధ్యక్షులు ముద్దగౌని సతీష్‌కుమార్ గౌడ్ ఆశాభావం వ్యక్తం చేశారు. నిరంతరం ఆధ్యాత్మిక సేవలో ఉంటు తన వంతు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తు అన్నదానాలు, స్వాములకు నిత్యావసర సరుకులు అందజేత, వసతి సౌకర్యాలు ఏర్పాటు చేస్తు కూడా హంగు ఆర్భాటం లేకుండా ప్రచారానికి దూరంగా ఉంటున్న బిసి సంక్షేమ సంఘం నాయకులు ముద్దగౌని సతీష్‌కుమార్‌గౌడ్ బుధవారం ఎల్బీనగర్‌లోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో శివ స్వాములకు నిత్యాన్నదానం కోసం బియ్యం పంపిణీ చేశారు. చేసిన సహాయం చెప్పుకోవడానికి కూడా ఇష్టపడని సతీష్‌కుమార్ ఆధ్యాత్మిక సేవలో భగంగా తనకున్న దాంట్లో నలుగురికి సహాయ పడాలనే సంకల్పంతో నిత్యావసర సరుకులు పంపిణి చేశానన్నారు. భగవంతుడు అందించే మంచి ఆరోగ్యం, సహాయం చేసే గుణమే మనస్సుకు ఎంతో సంత్రప్తిని కలుగ జేస్తుందని ఈసందర్బంగా ముద్దగౌని సతీష్‌కుమార్ తెలిపారు.

### ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటా : ఎమ్మెల్యే కేపీ.వివేకానంద



కొంపల్లి మేజర్ న్యూస్ : ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ, మరి సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషి చేస్తూనే ఉంటానని, ప్రజా అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించేందుకు సాయశక్తుల కృషి చేస్తానని ఎమ్మెల్యే కేపీ వివేకానంద పేర్కొన్నారు. బుధవారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సంక్షేమ సంఘాల నాయకులు ఎమ్మెల్యే కేపీ వివేకానందని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు శుభకార్యాలకు విచ్చేయాలని ఆహ్వానించారు. అనంతరం సంక్షేమ సంఘాల నాయకులు కాలనీలో పూర్తయిన పనులకు ఎమ్మెల్యేకి ధన్యవాదాలు తెలియజేస్తూ నూతన పనులపై వినతి పత్రాలు అందజేశారు.

### కుషాయిగూడ చర్లపల్లి డివిజన్లో నాయి బ్రాహ్మణ సేవా సంఘం సమావేశం



కాప్రా,మేజర్ న్యూస్ :బీహార్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కర్పూర ఠాగూర్ కు భారతరత్న ఇవ్వడం పట్ల బుధవారం నాయి బ్రాహ్మణ సంఘాలు సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాచమల్ల బాలకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా రాచమల్ల బాలకృష్ణ మాట్లాడుతూ శాస్త్రీయంగా నియమ నిబంధనలతోటి చేయాలని స్థానిక సంస్థ ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ లోనే అన్ని వర్గాలను ఎంబీసీ వర్గాలను అధ్యయనం చేసి ఆనాటి ముఖ్యమంత్రి కర్పూర ఠాగూర్ ఎంబీసీల పక్షాన 1978లో చేసిన విధానాన్ని రాష్ట్రంలో అమలు చేయాలని అన్నారు. నాయి బ్రాహ్మణ ఫెడరేషన్ కార్పొరేషన్ గా మార్చి పాలకమండలి నియమించి 500 కోట్లు విడుదల చేయాలని కళ్యాణకట్టలో పనిచేస్తున్న వారిని పర్మినెంట్ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కుషాయిగూడ చర్లపల్లి డివిజన్ అధ్యక్షులు మద్దికుంట్ల వినోద్ నాయి,ప్రధాన కార్యదర్శి కే శివకుమార్, కోశాధికారి టి రాజు ,రాష్ట్ర సహాయ కార్యదర్శి రాచమల్ల జగన్, తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ రోడ్డు సేఫ్ట్ మంత్ కార్యక్రమంలో భాగంగా తపస్య కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పించిన నాంపల్లి ట్రాఫిక్ ఎస్.ఐ.లు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃనేషనల్ రోడ్డు సేఫ్ట్ మంత్‌ను పురస్కరించుకుని జనవరి,15వ తేదినుంచి ప్రారంభంఅయి ఫిబ్రవరి,14వ తేదివరకు కొనసాగే హెల్మెట్ ధారణ–ట్రాఫిక్ సిగ్నల్స్‌వద్ద పాటించవల్సిన జాగ్రత్తల గురించి మంగళవారం నాంపల్లి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఆనందీ పర్యవేక్షణలో ట్రాఫిక్ ఎస్.ఐ.లు శివకుమార్,శేషులు ప్రత్యేకంగా తపస్య కళాశాల విద్యార్థులకు హెల్మెట్ ధారణ,ట్రాఫిక్ సిగ్నల్స్‌లవద్ద పాటించవల్సిన పద్దతులపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.ఐ.లు శివకుమార్,శేషులు మాట్లాడుతూ వాహనాలను నడిపేటప్పుడు తప్పని సరిగ్గా హెల్మెట్‌ను ధరిస్తే, రోడ్డు ప్రమాదాల బారినుంచి సునాయాసంగా బయటపడవచ్చున్నారు. ట్రాఫిక్ సిగ్నల్స్‌వద్ద నియమ నిబంధనలను పాటించడంవల్లకూడ రోడ్డు ప్రమాదాలనుంచి తప్పించుకోవచ్చున్నారు.

## నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

నిజాంపేట్ మేజర్ న్యూస్ : విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించే కార్యక్రమంలో భాగంగా నేడు ఉదయం 10–30 గంటల నుండి మధ్యాహ్నం 12–30 గంటల వరకు 11కేవీ శ్రీహోమ్స్ కాలనీ ఫీడర్‌లో విద్యుత్తు ఆపివేయబడిందని అలాగే శ్రీ హోంస్కాలనీ మధ్యాహ్నం 14–30 గంటల నుండి 16–30 గంటల వరకు ఎఫెక్ట ఏరియాస్ రైసినియా, మమత హాస్పిటల్, బొల్లారం ఇండీల్ ఏరియా ప్రాంతాలలో విద్యుత్ సరఫరా అంతరాయం కలుగుతుందని, వినియోగదారులు సహకరించాలని బాచుపల్లి ఏఈ శాంతకుమార్విజ్ఞప్తి చేశారు.



చర్లపల్లి డివిజన్ చిన్న చర్లపల్లి గాంధీ నగర్ కాలనీకి చెందిన పెద్దపల్లి శ్రీను శాలివాహన సంఘం నూతన ఆధ్యక్షులుగా ఎన్నికైనందున బుధవారం స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు పాల్గొన్నారు. కాప్రా,మేజర్ న్యూస్

**IN THE COURT OF THE HON'BLE 1ST SENIOR CIVIL JUDGE:: CITY CIVIL COURT: AT:HYDERABAD**

O.S. NO: 20 OF 2024

Between:

EDLA ARJUN PREM KUMAR & OTHERS ...Plaintiffs 1 to 7

And

1.THE TAHSILDAR NAMPALLY MANDAL & ANOTHER ...Defendants 1 and 2

To All Concerned

That the above named plaintiffs are filed the above suit for declaration to declare them as Class-II Legal Heirs of deceased Late EDLA ARJUN PADMA who died intestate 03.11.2023 Against you and another, said suit is posted on 22/02/2024 for objections. If any person or persons is /are having any objections may appear before the Hon'ble Court on dtd22/02/2024 at 10:30 AM. Either in person or through an Advocate. Failing which the matter will be decided as per law in your Absence.

SCHEDULE OF PROPERTY:

All that the Residential Flat No. 5, bearing municipal No. 5-9-22/46/5 on second floor in the building known as ARCHANA APARTMENTS of the premises bearing municipal no. 5-9-22/46, with undivided share 56 sq, yards is Situated at Adarshnagar, Hyderabad ,and Flat bounded by :- NORTH : OPEN TO SKY, SOUTH :OPEN TO SKY, EAST : STAIRCASE & FLAT NO 6, WEST : OPEN TO SKY

//By Order of the court//

Dated 30.01.2024

Advocate on record of the suit:
SD/- **Y. BHARATH,** Advocate,
Ho.No: 2-81/59/43 Dwarakanagar
phase 1, Chengicherla,
Hyderabad 500098, Ph:9618214652

**IN THE COURT OF HON'BLE JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT : AT : HAYATHNAGAR**

O.S. No.34 of 2024

Between:

Smt. BandariDhanamma and others ...Plaintiffs

AND

All concerned ...Defendants

To,
All Concerned,

Please take notice that, the Plaintiffs have filed the above SUIT for declaration to declare them as legal heirs of Late BandariRamulu S/o. Agaiah, who died on 10-08-2022 in respect of Suit Schedule Property and the same has been posted on 16-02-2024. If any person(s) having any objection or claims, they may appear on 16-02-2024at 10:30 AM, either in person or through advocate, Otherwise the matter will be decided basing the documents available on record.

SCHEDULE PROPERTY

All that the open land bearing Plot No. 78, admeasuring 283 Sq.Yds, in Survey No. 138, Anazpur Village, HayathnagarMdl (presently Abdullapurmet Mandal), Ranga Reddy District, and bounded by : North : Plot No. 79, South: 60' ft wide road, East : 33' ft wide raod, West: Plot No. 77

\\ By order of the court \\
Sd/- M/s. **BonkuriNaresh,**
Advocate,
Off : 3-13-442, Bharathnagar,
Road No. 7, L.B.Nagar, Ranga
Reddy District Cell : 9959230321

# సర్జరీ లేకుండా ఫిజియోథెరపీతో దీర్ఘకాలిక వ్యాధులు నయం

## మహాస్ ఫిజియోథెరపి సెంటర్ సందర్శనలో స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్‌కుమార్




వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌: మంచి సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని అందులో భాగంగా ప్రతి విభాగంలో ప్రజలకు సేవా భావంతో సేవలు అందించాల్సిన అవసరం ఉందని స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు, సామాజిక సేవకులు కొలిశెట్టి సంజయ్‌కుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు. నేర్చుకున్న వృత్తిని సేవా భావంతో నిర్వహించి నామ మాత్రపు ఫీజులతో వైద్య సేవలు అందించడానికి ఎలాంటి ఆపరేషన్లు, మందులు లేకుండా కేవలం ఫిజియోథెరఫి నిష్టాతులచే రోగాలు నయం చేసేందుకు ముందుకు వచ్చిన మహాస్ ఫిజియోథెరపీ నిర్వాహకులు అభినందనీయులన్నారు. మారుతున్న జీవన విదానానికి అనుగుణంగా పెరిగిపోతున్న వ్యాధులను నయం చేయచేసుకోవడానికి పరీక్షల పేరుతో లక్షల రూపాయలు ఖర్చు చేయాల్సిన దుస్థితి నేడు ఉందని ముందు జాగ్రత్త పాటించి వ్యాధులను నయం చేసుకోవడానికి కాలనీల వాసులు ముందుకు సాగాలని సంజయ్‌కుమార్ సూచించారు. వనస్థలిపురం గణేష్ టెంపుల్ కెనరా బ్యాంక్ పక్కన ఏర్పాటు చేసిన మహాస్ ఫిజియోథెరపీ సెంటర్‌ను సంజయ్‌కుమార్ సందర్శించి మారుతున్న జీవన విదానానికి అనుగుణంగా ప్రతి ఒక్కరు పని వత్తిడికి లోనవుతున్నారని అలాంటి వారికి ఫిజియోథెరపి చికిత్స ఎంతో ఉపయోగకరమన్నారు. రోగికి వైద్యులు అందించే మంచి వైద్య సేవలతోనే సగం రోగం నయమవుతుందని, రోగికి మంచి పలకరింపు ఉపశమనం పొందే మాటలతోనే సగం రోగం నయమవుతుందన్నారు. ఎలాంటి దీర్ఘకాలిక వ్యాధులకైనా సర్జరీ లేకుండా విదేశీ టెక్నాలజీతో అత్యాధునిక పరికరాలతో ఫిజియోథెరపీ వైద్య సేవలు అందించడానికి మహాస్ ఫిజియోథెరపీ లైఫ్‌ను ప్రారంభించిన నిర్వాహకులు డా. మహేష్‌ను సంజయ్ కుమార్ అభినందించారు. ఈ సందర్భంగా డా. మహేష్ మాట్లాడుతూ వనస్థలిపురం పరిసర ప్రాంత వాసులకు దీర్ఘకాలిక వ్యాధులకు సైతం ఫిజియోథెరపితో మంచి వైద్య సేవలు అందించడమే ధ్యేంగా మహాస్ ఫిజియోథెరపి సెంటర్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. నామ మాత్రపు ఫీజులతో నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో మహాస్ ఫిజియోథెరపి సెంటర్ ముందుకు సాగుతుందని ఆయన వివరించారు. మహాస్ ఫిజియోథెరపి సెంటర్ నిర్వహణలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి కాలనీల వాసులకు ఆరోగ్యంపై అవగాహన కల్పించనున్నట్లు డా. మహేష్ తెలిపారు.

# కుల గణన చేయటం హర్షించదగ్గ విషయం

## ప్రతిపాదన ఎవరిదైనా ప్రతిష్టించాల్సిన బాధ్యత బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్ ది ; బోల్ల శివ శంకర్



హైదరాబాద్, మేజర్ న్యూస్:రాష్ట్ర ప్రభుత్వం కుల గణన చేయటం హర్షించదగ్గ విషయం కానీ అసెంబ్లీ ఆవరణలో పూలే విగ్రహ ఏర్పాటుపై ప్రభుత్వ వైఖరిని స్పష్టం చేయాలని ఇట్టి విషయంపై ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రతిపాదించడం ఏమైనా ఆటంకమా ఇది అడగరాని విషయమా అని జాతీయ పద్మశాలి రాజకీయ విభాగం జాతీయ అధ్యక్షులు బొల్ల శివశంకర్ బుధవారం ఒక పత్రిక ప్రకటనలో ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అసెంబ్లీ ఆవరణలో బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలని ఆనాటి తెలంగాణ జాగృఎతి అధ్యక్షురాలు హోదాలో కల్వకుంట్ల కవిత స్పీకర్ నాదెండ్ల మనోహర్ కు చేసిన విజ్ఞప్తి కి స్పందించిన ఆయన విగ్రహం ఏర్పాటు చేయడంతో పాటు కవిత చేసిన కృఎషిని ఆనాడు తన లెటర్ పై అభినందిస్తూ రాసి పంపిన విషయం ప్రజలకు విధితమే ఆనాడు ఏ పదవిలో లేకున్నా ఉమ్మడి రాష్ట్రంలో అసెంబ్లీ ప్రాంగణంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటుకు కృఎషి చేసినా కవిత ఈనాడు సాధించుకున్న తెలంగాణలో మాజీ పార్లమెంట్ సభ్యురాలుగా ప్రస్తుతం ఎమ్మెల్సీగా కొనసాగుతున్న కవిత తెలంగాణ అసెంబ్లీ ప్రాంగణంలో అణగారిన వర్గాల స్ఫూర్తి ప్రదాత పూలే విగ్రహాన్ని నెలకొల్పాలని కోరడం తప్ప అన్నారు ఒక బీసీ బిడ్డగా బీసీ మంత్రిత్వ శాఖ మంత్రిగా పొన్నం ప్రభాకర్ ఎవరు ప్రతిపాదించారన్న విమర్శలకు పోకుండా పూలే విగ్రహ ఏర్పాటుకు ప్రత్యేకమైన చొరవ తీసుకొని, త్వరితగతిన ఏర్పాటు చేయించాలని డిమాండ్ చేశారు.

## తోరణాలు .. జండాలతో .. స్వాగతం పలుకుతున్న సిపిఐ జాతీయ సమితి సమావేశాలు




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జాతీయ సమితి సమావేశాలు ఫిబ్రవరి 2,3,4 తేదీలలో హైదరాబాదులో జరుగుతున్న సందర్భంగా హైదరాబాద్ నగరంలోని నారాయణగూడ వై ఎం సి ఏ చౌరస్తా వద్ద జెండాలు ,తోరణాలు, ఫ్లెక్సీ బ్యానర్లతో వివిధ రాష్ట్రాల నుండి వస్తున్న ప్రతినిధులకు స్వాగతం పలుకుతూ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎస్ ఛాయాదేవి మాట్లాడుతూ ఫిబ్రవరి 2 నుండి 4వ తేదీ వరకు జరుగు సిపిఐ జాతీయ సమావేశాలలో దేశంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై వివిధ రాష్ట్రాల్లో నుండి వచ్చిన ప్రతినిధులు చర్చించుకుని రాబోవు రోజులలో ప్రజా ఉద్యమాలకు రూపకల్పన చేస్తారని ఈ సందర్భంగా ఆమె అన్నారు. హైదరాబాద్ నగరవ వ్యాప్తంగా అలంకరణ ఏర్పాటులో సిపిఐ హైదరాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కమతం యాదగిరి, స్టాలిన్, సిపిఐ హైదరాబాద్ జిల్లా నాయకులు నేర్లకంటి శ్రీకాంత్, చెట్టు కింద శ్రీనివాస్ కాంపల్లి కళ్యాణ్ కుమార్ అఖిల్,అనిల్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ ప్రభుత్వ సలహాదారు గా నియమితులైన మాజీ మంత్రి షబ్బీర్ అలీ నీ బుధవారం ఉప్పల శాసనసభ్యుడు బండారు లక్ష్మారెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కాప్రా,మేజర్ న్యూస్ :



ఇటీవల అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొంది తిరిగి ఇంటికి వచ్చిన అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను బుధవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పరామర్శించారు. ఆయన ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.కాప్రా,మేజర్ న్యూస్ :

## క్రీడలు వినోదాన్ని పంచేవి మాత్రమే కాదు ఆరోగ్యాన్ని పెంచేవి కూడా : ఎమ్మెల్యే కేపీ. వివేకానంద





కొంపల్లి మేజర్ న్యూస్ : క్రీడలను ఆడటం గొప్ప వినోద కార్యకలాపం మాత్రమే కాదు, ఇది శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతో పాటు అనేక ఇతర ప్రయోజనాలను కూడా అందిస్తుందని ఎమ్మెల్యే కేపీ. వివేకానంద పేర్కొన్నారు. బుధవారం కొంపల్లి మున్సిపాలిటీ దూలపల్లి గాంధీ విగ్రహం సమీపంలో నాగ వంశీ, భాను ప్రకాష్ ల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన స్పిరిట్ ఫీల్డ్ అరేనా బాక్స్ క్రికెట్, వాలీబాల్ ను ఎమ్మెల్యే కేపీ వివేకానంద ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ యువకులు ఉద్యోగం వైపు కాకుండా తమ సొంత గుర్తింపు కోసం వ్యాపార రంగంలో అడుగుపెట్టడం చాలా సంతోషించదగ్గ విషయమన్నారు. క్రీడలు మనలో అలసటను తగ్గించి శారీరకంగా, మానసికంగా దృఎఢత్వంగా ఉండేలా చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, గంగయ్య నాయక్, కౌన్సిలర్లు దప్పు కిరణ్, శివకుమార్ గౌడ్, దూలపల్లి పాక్స్ డైరెక్టర్ బూర్గుబావి సత్యనారాయణ, మాజీ డైరెక్టర్ నవీన్ గుప్త, దూలపల్లి మాజీ సర్పంచ్ చింతల దేవేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రొటెస్ట్ మార్చ్‌ని విజయవంతం చెయ్యండి





హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):నూతన జాతీయ విద్యా విధానం 2020 ని రద్దు చేయాలని ఫిబ్రవరి 3న ఢిల్లీలో జరిగే ప్రొటెస్ట్ మార్చ్ ని విజయవంతం చెయ్యండని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ( పిడిఎస్ యు) రాష్ట్ర అధ్యక్షులు మహేష్,ఉపాధ్యక్షులు గడ్డం శ్యామ్ పిలుపు నిచ్చారు.బుధవారం మార్క్స భవన్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నూతన జాతీయవిద్యా విధానం- 2020 పేరుతో విద్యను కషాయికరణ, కార్పొరిటికరణను ప్రోత్సహిస్తున్నారు. ఆశాస్త్రీయ భూతవిద్య, జ్యోతిష్యంను విద్యార్థుల మెదల్లో చోప్పిస్తూ సమాజంను తిరోగమనం వైపు తీసుకెళ్తున్నారని అవేదన వ్యక్తం చేశారు. తక్షణమే నూతన జాతీయ విద్యా విధానం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ ప్రధానకార్యదర్శి కంచనపల్లి శ్రీను విద్యానగర్ అధ్యక్ష కార్యదర్శులు గౌతం,అసిఫ్ జిల్లా నాయకులు గణేష్,పవన్ ,శ్రీకాంత్,మహేష్,రాజు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసిన కొలన్ హన్మంత్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, కోఆపరేషన్, హ్యాం డ్లూమ్స్ అండ్ టెక్స్టైల్స్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును బుధ వారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, గణేష్, ప్రభాకర్, రవీందర్, బుచ్చిరెడ్డి, జితేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలి : కార్పొరేటర్ శ్రీనివాస్ రావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :శేరిలింగంపల్లి నియోజకవర్గం హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని హిల్స్, ప్రగతి నగర్ రోడ్డుపై చేపట్టనున్న మంజీర పైప్ లైన్ లీకేజీ మరమ్మత్తు పనులను ట్రాఫిక్ మళ్లింపు విధివిధానాలపై కేపిహెచ్బి ట్రాఫిక్ సీఐ వెంకట్ తో జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్, వాట్ర్ బోర్డు అధికారులతో కలసి కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బంది కలగకుండా త్వరితగతిన మరమత్తు పనులు పూర్తి చేసి నీటి సరఫరా కి ఎటువంటి అంతరాయం లేకుండా చూడాలని అధికారులను కార్పొరేటర్ ఆదేశించారు. రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఇంకా ఎక్కడైనా లీకేజ్ అయ్యే పరిస్థితి ఉన్న పైప్ లైన్ లను గుర్తించి లీకేజీ మళ్ళీ సంభవించకుండా వాటిని కూడా సరిచేయాలని సూచించారు. డివిజన్ లో ఎక్కడ నీటి సమస్య తలెత్తకుండా కిందిస్థాయి సిబ్బందితో సమన్వయం చేసుకోవాలని అధికారులకు కార్పొరెటర్ నార్నె శ్రీనివాస రావు సూచించారు. అదేవిధంగా మరమ్మత్తు పనులకు ప్రజలు సహకరించి పోలీసుల సూచనలు పాటించాలని కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు తెలిపారు. జెఎన్టియు ప్రధాన రహదారి నుండి అడ్డగుట్ట, హెచ్ఎంటి హిల్స్, ఆదిత్య నగర్ మీదుగా ప్రగతి నగర్ కు నిత్యం వేల సంఖ్యలో వాహనాలు తిరుగుతాయని మంజీర పైప్ లైన్ లీకేజీ మరమ్మత్తు పనులు చేపట్టే సమయంలో ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బంది కలగకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు ట్రాఫిక్ పోలీసు అధికారులకు సూచించారు. అదేవిధంగా ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తున్న అడ్డంకులను, రోడ్డుకి అడ్డంకిగా ఉన్న వాటిని తొలగించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కల్గకుండా చూడాలని, చుట్టూ ప్రక్కల ఉన్న వాళ్ళు వాహనాలు రోడ్ల పై పార్కింగ్ చేసి ప్రజలకు ఇబ్బందులకు గురిచేయవద్దు తెలియజేసారు. అదేవిధంగా ప్రతి కాలనీ, బస్తీల్లో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఎలాంటి అసౌక్ర్యం కల్గుండా చూస్తానని ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు. మీ కాలనీ లలో ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా నన్ను కానీ, కార్పొరేటర్ కార్యాలయాన్ని కానీ సంప్రదించాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఏఈ లు ప్రశాంతి, రాజీవ్, వర్క్ ఇన్స్పెక్టర్ మహాదేవ్, సయ్యద్ ఖాజా, లైన్ మెన్ సునీల్ డివిజన్ ఉపాధ్యక్షుడు పోతుల రాజేందర్ కాలనీ వాసులు కేఎస్ఆర్ మూర్తి, గోపీచంద్, సూర్యనారాయణ రాజు, నర్సింహ రాజు, ప్రసాద్ రాజు, రవి, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## గజల్ వేడుక..



ముషీరాబాద్/రవీంద్ర భారతి మేజర్ న్యూస్:ప్రపంచ రికార్డులను పొంది భారత దేశ గజల్ చరిత్రలో నూతన అధ్యాయానికి నాంది పలికిన మోహనమహోత్సవం రవీంద్ర భారతి సమావేశ మందిరం లో జరిగింది.రాజా వాసి రెడ్డి ఫౌండేషన్ అధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమం లో ప్రసిద్ధ గజల్ కవయిత్రి రాజా వాసిరెడ్డి రచించి,గానం చేసి లక్ష్మి క్రిష్ణలచే ప్రదర్శించబడిన గజళ్ళ ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది.ఈ కార్యక్రమానికి నేటి నిజం పత్రిక సంపాదకులు బైసా దేవదాస్ అధ్యక్షత వహించారుముఖ్య అధితిగా మామిడి హరి కృాఎష్ణ మాట్లాడుతూ గజల్ చరిత్ర,ఘనత,తెలంగాణలో దాని ప్రస్తనం లలితమైన పదాలతో హృాఎదయాన్ని తాకేలా ఉన్నాయనీమల్లీశ్వరి గజళ్ళ ప్రాముఖ్యత గురించి తెలియజేశారు.కళా రత్న డాక్టర్..బిక్కి క్రిష్ణ గజళ్ళ శైలి గురించి మాట్లాడారు.డాక్టర్ వి. డి. రాజ గోపాల్ మోహన గజళ్ళ పై వచ్చిన సమీక్షలన్నిటిని చిన్న పుస్తకరూపంలో చేసి ఈ సందర్భంగా మల్లీశ్వరి కి బహూకరించారు..సూరారం శంకర్ మల్లీశ్వరి నీతెలుగు గజల్ వాగ్గేయకారిణి' అనే బిరుదుతో సత్కరించారు.జి కె తెలుగు టాకీస్ వ్యవస్థాపకులైన గజళ్లను డాక్యుమెంట్ చేసినలక్ష్మికృాఎష్ణను సంస్థ పక్షాన ఘనంగా సత్కరించారు శశి బాల కవయిత్రి ని అభినందించారు.సభ కార్యక్రమానికి ముందు డాక్టర్ రాధ కుసుమ నిర్వహణలో గజల్ గానం లో రఘువీర్ ప్రతాప్,షేక్ బడా జాన్ పైదా,విజయ గోలి,లలిత వర్మ, యం. నాగేశ్వర రావు,హంస గీతి, నౌరి రఘురామ మూర్తి,,సిరికొండ నరసింహ రాజు, తుమ్మూరి రామమోహన్ రావు తదితరులు పాల్గొన్నారు. ఆతిథులకు,గజల్ కవులకు రాజావాసి రెడ్డి ఫౌండేషన్ చైర్మన్ రాజ వాసిరెడ్డి మల్లీశ్వరి సన్మానం చేశారు.

## రాజ్యాధికారం సాధన ఎజెండాతో పార్లమెంట్ ఎన్నికల్లో దళిత బహుజన పార్టీ పోటీ

### జాతీయ అధ్యక్షులు, సుప్రీమ్ కోర్ట్ అడ్వాకేట్ వడ్లమూరి కృష్ణ స్వరూప్

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :ప్రధాని మోడీ హయాంలో భారత రాజ్యాంగాన్ని కాలరస్తూ మెజార్టీ ప్రజలను బానిసలూగా మారుస్తున్నారని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృాఎష్ణ స్వరూప్ ఆరోపించారు. ఈ మేరకు బుధవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పార్టీ నాయకులతో కలిసి మాట్లాడారు. దేశ సంపదను ప్రజల ఆస్తులను అంబానీ ,ఆదని మార్వాడి కార్పొరేట్ శక్తులకు ,దోపిడీ వర్గాలకు దోచి పెడుతున్నారని ధ్వజమెత్తారు. సేచ్చా, సమానత, సౌభ్రాతృాఎత్వంల ను, డాక్టర్ అంబేద్కర్ రాజ్యాంగం ను పక్కన పెట్టి మనుస్మృాఎతి, కాషాయ రాజ్యాంగని బీజేపీ సర్కార్ అమలు చేస్తుందని వాపోయారు. రాజ్యాంగని రక్షించుకుందాం ..... దేశాన్ని కావుడుకుందాం అన్నారు.రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఈవీఎం లను అడ్డుపెట్టుకొని,మోడీ సర్కారు గెలవడానికి ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలను ఈవీఎం మిషన్లతో కాకుండా ,బ్యాలెట్ పేపర్ తో ఎన్నికల నిర్వాహనకు ఎలక్షన్ కమిషన్ అఫ్ ఇండియా, చర్యలు చేపట్టాలని డిమాండ్ చేసారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలో మోడీ సర్కారు గెలిస్తే పౌర సమాజానికి బానిసత్వం తప్పదని హెచ్చరించారు. దేశ వ్యాప్తంగా 100 కు పైగా ఎంపీ స్థానాలకు పార్టీ అభ్యర్థులు పోటీ చేస్తున్నారని వడ్లమూరి కృాఎష్ణ స్వరూప్ తెలిపారు.పార్టీ అభ్యర్థులను రానున్న ఎన్నికలో ఓటు వేసి



ఆదరించాలని పౌర సమాజానికి విజ్ఞప్తి చేసారు. ఈ సందర్భంగా, పార్టీ ఎంపీ అభ్యర్థుల, తొలి జాబితాను మీడియా సమావేశంలో విడుదల చేసారు. హైదరాబాద్ పార్లమెంట్ కు షేక్ బాషా, సికింద్రాబాద్ కు జేఎన్ రావు, భువనగిరి కు బి, సందీప్ కుమార్, మహబూబాబాద్, పార్లమెంట్ కు ఏ.రవీందర్ నాయక్, చేవెళ్ల పార్లమెంట్ కు రాజు, మల్కాజ్గిరి పార్లమెంట్ నుండి వడ్డే శ్రీనివాస్ రావు పోటీ చేస్తారని తెలిపారు, రెండో జాబితా ఫ్రిబ్రవరి 11వ తేదీన విడుదల చేస్తామని తెలిపారు, ఈ మీడియా సమావేశంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, బీరం సతీష్,.దళిత బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ ఇటీకాల గణేష్, పార్టీ గ్రేటర్ వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్పరి సుబ్బారావు, పార్టీ నాయకులు సిహెచ్ కరుణాకర్, పెండియాల సుచెంద్రరావు, విద్యార్థి నాయకులు అజయ్, వినోద్,రవీందర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సూర్య దినపత్రిక క్యాలండర్‌ను ఆవిష్కరించిన గోల్కొండ సబ్ రిజిస్ట్రార్ సయ్యద్ సిరాజ్ అన్వర్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః"సూర్య" దినపత్రిక నూతన సంవత్సర క్యాలండర్‌ను గోల్కొండ సబ్ రిజిస్ట్రార్ సయ్యద్ సిరాజ్ అన్వర్ లాంఛనంగా తన కార్యా లయంలో ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో గోల్కొండ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న మహ్మద్ అన్వర్ ఉల్-హాక్,సూర్య దినిపత్రిక సిటీబ్యూరో రిపోర్టర్ గోగికార్ శ్రీనివాస్‌జీలు పాల్గొన్నారు.

## నక్క రమేష్ భాయ్‌కి ఘనంగా జన్మదిన వేడుకలు

### అంబర్‌పేట్ సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో బర్త్ డే విషెస్





హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):అంబర్పేట్ సీనియర్ సిటిజెన్స్ గ్రూప్ ఆధ్వర్యంలో నక్క రమేష్ 79వ పుట్టినరోజును ఆయన స్వగృాఎహంలో స్నేహితులందరూ కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెండు గ్రూపుల మిత్రులందరు శాలువా కప్పి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రమేష్ భాయ్ మాట్లాడుతూ... స్నేహానికన్న మిన్న లోకాన లేదురా అని పాటలో ఉన్న కమ్మదనం నిజ జీవితంలో జరుగుతున్నప్పుడు ఆ ఆనందానికి హద్దులు ఉండవు . మంచి స్నేహితులు ఉంటే అన్నీ ఉన్నట్టే అంటూ, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మిత్రులందరికీ ధన్యవాదాలు తెలిపారు. తన పుట్టినరోజు స్నేహితుల మధ్య జరిగినందుకు రమేష్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమనికి నామాల కృాఎష్ణ ,పద్మ పాండురంగం, దేవరుప్పుల ఆంజనేయులు ,దేవరుప్పుల బాలకృాఎష్ణ, దేవరుప్పల విజయ్ కుమార్,మనోహర్ , మల్లేష్ గౌడ్, హంశరం, ఆర్టీసీ రాములు,సత్యనారాయణ, పూజారి సోమయ్య,,పోలీసుసత్తయ్య , దేవేందర్ , తండు అంజయ్య గౌడ్ మిత్రబృాందం పాల్గొన్నారు.

## ఆర్.ఎం.ఓ.డా. పి. సుష్మాకు అభినందనలు తెలిపిన ఉస్మానియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. బి. నాగేందర్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃఉస్మానియా ఆసుపత్రి సి.ఏ.ఎస్. ఆర్.ఎం.ఓ. డా. పి. సుష్మా న్యూఢిల్లీలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ తరపున హాస్పిటల్ మేనేజ్‌మెంట్ కోర్సులో పి.జి. డిప్లోమాను దిగ్విజయంగా పూర్తి చేయడంపట్ల బుధవారం ఉస్మానియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. బి. నాగేందర్ తరపున ఆమెకు ప్రత్యేకంగా పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా పలువురు ఆసుపత్రి ఆర్.ఎం.ఓ.లు డా.పి. సుష్మాకు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు.

## ప్రగతి బాటలు..



ముషీరాబాద్ నియోజకవర్గంలో రాంనగర్ డివిజన్ బాకారం కెప్టెన్ కుక్ హోటల్ దగ్గర ఎనిమిది లక్షల వ్యయంతో డ్రైనేజ్ పైప్ లైన్ పనులు మరియు మేదర్ బస్తీలో 8 లక్షల వ్యయంతో డ్రైనేజ్ పైప్లైన్ పనులను ప్రారంభించిన ముషీరాబాద్ శాసనసభ్యులు శ్రీ ముఠాగోపాల్ , స్థానిక కార్పొరేటర్ రవి చారి, బిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు ముఠా జయసింహ, సీనియర్ తెరాస నాయకులు శంకర్ ముదిరాజ్ స్థానిక కార్యదర్శి దామోదర్ రెడ్డి, ముదిగొండ మురళి, ఎర్రం శేఖర్, కేశవపురం అరుణ్, డేవిడ్ రాజ్, కొండమడుగు మధు, టీవీ రాజు, నర్సింగరావు, కళ్యాణ్, గోరఖ్నాథ్, సాయి చాణిక్య రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, నితిన్, మోసిన్, జావిద్ ఖాన్, సదర్ సాబ్, జావిద్ భాయ్, ఖదీర్, అజీజ్, గుండప్ప, మహేష్, నర్సింలు, శ్రీనివాస్, వాటర్ వర్క్స్ డీజీఎం మోహన్ రాజ్ తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ-ప్రైవేట్ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు డ్రామా-మోనో యాక్షన్ కాంపిటీషన్-ఆర్.రోహిణి




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃనేషనల్ గ్రీన్ కోర్ప్స్ తెలంగాణ ఆధ్వర్యంలో హైదరాబాద్ జిల్లా విద్యాశాఖ సమన్వయంతో ప్రభుత్వ,ప్రైవేట్ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు డ్రామా,మోనో యాక్షన్ కాంపిటీషన్ నిర్వహిస్తున్నట్లు హైదరాబాద్ జిల్లా విద్యాశాఖాధికారిణి ఆర్. రోహిణి ఓ ప్రకటనలో తెలిపారు. జనవరి,29వ తేదిన సిస్టర్ నివేదిత స్కూల్ అమీర్‌పేట్ మండలంలో జిల్లా విద్యాశాఖాధికారిని ఆదేశాలమేరకు జిల్లా సైన్స్ అధికారి సి. ధర్మేందర్‌రావు,స్టేట్ ప్రాజెక్టు ఆఫీసర్ టి. రాధికాలు నిర్వహించడం జరిగిందని ఆమె తెలిపారు. సిస్టర్ నివేదిత స్కూల్ అమీర్‌పేట్ మండలం ప్రిన్సిపాల్ లలితకుమారి తనవంతు స్కూల్‌లో కాంపిటీషన నిర్వహించేందుకు తగిన సహకారం అందించారన్నారు. డ్రామా అంశంపై సింగిల యూజ్ ప్లాస్టిక్‌వల్ల కలిగే అనర్థాలు,వాటికి ప్రత్యామ్నాయ మార్గాలపై 25స్కూల్‌నుంచి విద్యార్థులు,గైడ్ టీచర్లతో డ్రామా,మోనో యాక్షన్ కాంపిటీషన్‌లో పాల్గొన్నారు. మొదటి స్థానంలో భారతీయ విద్యా భవన్ విద్యార్థులు నిలిచారు. రెండో స్థానంలో జ్ఞాన భారతి మోడల్ స్కూల్ విద్యార్థులు,మూడో స్థానంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆజంపురా విద్యార్థులు నిలిచారు. మోనో యాక్షన్ కాంపిటీషన్‌లో మొదటి స్థానం లిటిల్ ఫ్లవర్ టెంపుల్ అల్వాల్ స్కూల్ విద్యార్థి ఎం.గణేష్,రెండో స్థానంలో నృపతుంగ హైస్కూల్ విద్యార్థి సిద్దేశ్,మూడో స్థానంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల మలక్‌పేట్ విద్యార్థిని అపర్ణలు నిలిచారు. విజేతలకు జిల్లా సైన్స్ అధికారి సి. ధర్మేందర్ రావు,స్టేట్ ప్రాజెక్టు ఆఫీసర రాధిక, సిస్టర్ నివేదిత డైరెక్టర్ హరప్రసాద్‌లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా విజేతలకు సర్టిఫికేట్‌తోపాటు నగదు బహుమతినికూడ అందజేశారు.

## బ్యాంకులద్వారా రుణాలు ఇప్పిస్తానంటూ అమాయకులను నిండా ముంగిన ఘరానా మహిళా నిందితురాలి అరెస్టు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃఅమాయకులకు కమీషన్ పద్ధతిలో బ్యాంకులద్వారా రుణాలు ఇప్పిస్తానంటూ వారివద్దనుంచి అందినంత దండుకుని తప్పించుకుని తిరుగుతున్న ఓ ఘరానా మహిళా నిందితురాలిని హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. ఈకేసుకు సంబంధించిన పూర్తి వివరాలను సి.సి.ఎస్. డి.డి. జాయింట్ సి.పి. ఏ.వి. రంగనాథ్ తెలిపిన వివరాల ప్రకారం.....శృతి మయూర్ బాఫ్నా అనే మహిళా నిందితురాలు అమాయకుల బ్యాంకు ఖాతాల కొనుగోలు విషయంలో కమీషన్ పద్ధతిలో మధ్యవర్తులద్వారా బ్యాంకు లావాదేవీలను నడిపేందుకు ప్రత్యేకంగా టెనెక్స్ ఇన్‌వెస్ట్‌మెంట్ అండ్ ట్రేడింగ్ ఫర్ స్టాక్ మార్కెట్ అండ్ క్రిప్టూ మార్కెట్ ట్రేడింగ్ పేరిట సంస్థను ప్రారంభించింది. ఇదిలా ఉండగా పద్మారావునగర్‌కు చెందిన ఓ బాధితుడిని ఈ నిందితురాలు నిండా మోసగించడంతో,జరిగిన మోసం గురించి సి.సి.ఎస్. పోలీసులకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఫిర్యాదును అందుకున్న సి.సి.ఎస్. పోలీసులు నిందితురాలి కదలికలపై పూర్తి దృష్టిని కేంద్రీకరించి, ఏట్టకేలకు నిందితురాలిని అరెస్టు చేయడం జరిగిందని జాయింట్ సి.పి. రంగనాథ్ తెలిపారు. ఈ నిందితురాలిమీద రాష్ట్ర వ్యాప్తంగా 25 చీటింగ్ కేసులు నమోదు అయినట్లు ఆయన చెప్పారు. ఈ కేసును డి.సి.పి. డి. కవిత, సి.సి.ఎస్. ఏ.సి.పి. ఆర్.జి. శివమారుతి,ఇన్‌స్పెక్టర్ ఎస్. నరేష్, ఎస్.ఐ. ఏ.శైలేంద్ర, హెచ్.సి.లు,వేంకటేష్, మహ్మద్ ఫెరోజ్,పి.సి.లు రఘు,ఎస్.రవి తదితరులు పాల్గొన్నారు.

## యూసఫ్ గూడలో ఘనంగా గద్దర్ జయంతి వేడుకలు

**స్నేహితుడి జయంతికి 4000 మంది విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేసిన రమేష్ యాదవ్**





జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్: గద్దర్ పేరు తెలియని వారు తెలుగు రాష్ట్రాలలో వుండరు. విప్లవకారుడిగా, చైతన్య గీతాలతో ప్రజలను ఉర్రూతలాడించిన వ్యక్తి. భౌతికంగా గద్దర్ మన మధ్య లేకపోయినా గద్దర్ స్నేహితులు, అభిమానులు మర్చిపోలేరు.గద్దర్ కి చిన్న శ్రీశైలం యాదవ్ కుటుంబం తో మంచి స్నేహ సంబంధాలు కలిగివుంది. చిన్న శ్రీశైలం యాదవ్ సోదరుడు రమేష్ యాదవ్ కి గద్దర్ మంచి స్నేహితుడు కావడం గద్దర్ జయంతి ని పురస్కరించుకుని జుబ్లీహిల్స్ నియోజకవర్గం లో యూసఫ్ గూడ లో పలు ప్రాంతాల్లో బీసీ నాయకులు చిన్న శ్రీశైలం యాదవ్, పోచమ్మ ఆలయ కక్మిటీ చైర్మన్ రమేష్ యాదవ్, కంటెస్టెడ్ ఏంఎల్ఏ నవీన్ యాదవ్, చిత్రపురి సొసైటీ ఉపాధ్యక్షులు ప్రవీణ్ కుమార్ యాదవ్(వెంకట్ యాదవ్) ఆద్వర్యం లో 4000 మంది విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. గద్దర్ చనిపోయిన ఆయన పేరుమీద కార్యక్రమాలు చెయ్యడం పై పలువురు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గద్దర్ తో తనకు ఉన్న భౌందాన్ని రమేష్ యాదవ్ గుర్తు చేసుకున్నారు. కార్యక్రమం లో సత్యం యాదవ్, చక్రి, మహేష్ యాదవ్, శివ, కాశీ తదితరులు పాల్గొన్నారు.

## శాంటా మారియా విద్యార్థుల ప్రాజెక్టులకు ప్రశంసలు - ఐఎస్‌పీ చేంజ్ మేకర్స్ ప్రోగ్రామ్‌లో గ్రాంట్లు



హైదరాబాద్, మేజర్ న్యూస్ : ఇంటర్నేషనల్ స్కూల్స్ పార్టనర్‌షిప్ (ఐ ఎస్ పీ) చేంజ్‌మేకర్స్ ప్రోగ్రామ్‌లో శాంటా మారియా ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థుల ప్రాజెక్టులు ఉత్తమంగా నిలిచాయి. వీరు సమర్పించిన 'మర్యాదపూర్వక సంభాషణల క్రూసేడ్' 'ఈట్‌వైజ్' ప్రాజెక్టులు గ్రాంట్లు కూడా పొందాయి. ఇంటర్నేషనల్ స్కూల్స్ పార్టనర్‌షిప్ చేంజ్‌మేకర్స్ ప్రోగ్రామ్ అనేది సామాజిక ప్రభావం చూపే కార్యక్రమాలకు అవసరమైన సాధనాలు, పద్ధతులను విద్యార్థులకు ఇస్తుంది. దీంతో విద్యార్థులు సమాజంలోని ఆందోళనలను పరిష్కరించవచ్చు. ఇవి భవిష్యత్తును రూపొందించడంలో కీలకపాత్ర పోషిస్తాయి.

ఈ ప్రాజెక్టులో మొదటిది 'మర్యాదపూర్వక సంభాషణల క్రూసేడ్' అనే ప్రాజెక్టు. ఇది సురక్షితమైన, గౌరవప్రదమైన ఆన్‌లైన్ వాతావరణాన్ని పెంపొందించడం లక్ష్యంగా చేసుకుంది. అనుచిత భాషను ఎదుర్కోవడం, సానుకూల మౌఖిక ప్రవర్తనను ప్రోత్సహించడం దీని ఉద్దేశం. ప్రవర్తనా నియమావళిని ఏర్పాటు చేయడం, ఆన్‌లైన్ గైడ్‌లు, వెబ్‌నార్లు వంటి విద్యాపరమైన విషయాలను రూపొందించడం, ఏఐ ఆధారిత కంటెంట్ ఫిల్టర్‌లను అమలు చేయడం, అభ్యంతరకరమైన కంటెంట్ కు రిపోర్టింగ్ మెకానిజమ్‌ను అభివృద్ధి చేయడం ద్వారా దీనిని సాధించాలని ఆలోచిస్తుంది. ఈ ప్లాట్‌ఫారమ్‌లలో ఆన్‌లైన్ కమ్యూనికేషన్ ప్రాముఖ్యతపై అవగాహన పెంచే ప్రచారం కూడా ఉంది. సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు, డిజిటల్ హక్కుల సంస్థల సహకారంతో ఫౌల్ లాంగ్వేజ్ వినియోగాన్ని అరికట్టడం, ప్రతికూల ప్రభావంపై మరింత అవగాహన కలిగేలా ప్రజలను సంసిద్ధత చేయడం, ఆలోచనాత్మకంగా విధానాలపై ఈ ప్రాజెక్ట్ పని చేస్తుంది. ఈ ప్రాజెక్టులో రెండోది ప్రాథమిక పాఠశాల విద్యార్థులు సమర్పించిన ఈట్‌వైజ్'. ఈ ప్రాజెక్ట్ ద్వారా ఆహార పద్ధతుల్లో సానుకూల పరివర్తనను తెప్పించడమే లక్ష్యం. అనారోగ్యకరమైన ఆహారం తాలుకా ప్రభావాన్ని చూపించడమే ప్రధాన ఉద్దేశం. ఇది పిల్లలలో ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహిస్తుంది. ఈ ప్రాజెక్టు అమలులో వయస్సు - తగిన ప్రశ్నపత్రాలు, పోషకాహారంపై ప్రదర్శనలు తదితర ఉంటాయి. కళలపై పోటీలు, రెసిపీని బుక్‌లెట్ల ద్వారా పంచి అవగాహన కల్పించనున్నారు. ఈ ప్రాజెక్ట్‌లో భాగంగా పాఠశాలలో ఉత్తమ అభ్యాసాలను పంచుకోవడం, ఇంటర్-హౌస్ పోటీల ద్వారా ఆరోగ్యకరమైన పోటీ, జవాబుదారీతనం పెంపొందించడం ఉన్నాయి. ఆర్గానో ఈటీ భాగస్వామ్యంతో సేంద్రీయ ఉత్పత్తుల కోసం పాఠశాలలో కిచెన్ గార్డెన్ రూపొందించడం కూడా ఉంది.ఉత్తమ ఆహారాన్ని ఎంపిక చేసుకోవడం ముఖ్యమైనది. ఆరోగ్యకర జీవనశైలితో వ్యాధులను నివారించాలి. ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించాలి. బాధ్యత, తాదాత్మ్యం, అవగాహన కల్పించడం ద్వారా భవిష్యత్ తరాన్ని ప్రోత్సహించాలి.

ఈ సందర్భంగా శాంటా మారియా విద్యార్థి వనికా మాట్లాడుతూ ఐ ఎస్ పీ చేంజ్‌మేకర్స్‌లో భాగస్వామిగా ఉండటం గర్వంగా ఉందన్నారు. ఈట్‌వైజ్ ప్రాజెక్ట్ తో ప్రతి భోజనంలోనూ మార్పు తాలుకా అద్భుతమైన శక్తిని స్వీకరించానన్నారు. ఇది తినడం గురించి మాత్రమే చెప్పదని, మార్పును ఎంచుకోవడంతోనే ఆరోగ్యకరమైన దిశలో అడుగులు పడతాయని చెప్పారు.

ఈ సందర్భంగా శాంటా మారియా ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపాల్ రుచిరా ఘోష్ మాట్లాడుతూ మా విద్యార్థులు సానుకూల మార్పునకు రూపశిల్పులుగా మారుతున్నారని తెలిపారు. చిన్న చిన్న చర్యలు కూడా మంచి ప్రభావం చూపిస్తాయని చెప్పారు. ఈట్‌వైజ్, మర్యాదపూర్వక ప్రాజెక్టులు మా సమిష్టి ప్రయత్నాలకు ఉదాహరణగా నిలుస్తాయని తెలిపారు. వీటి ద్వారా మా విద్యార్థులు మార్పును స్వీకరించడంతో పాటు ఆరోగ్యకరమైన, గౌరవప్రదమైన, స్థిరమైన భవిష్యత్తు కోసం ఉత్ప్రేరకాలుగా మారుతున్నారని పేర్కొన్నారు.

## సిసి రోడ్డు నిర్మాణ పనులలో జాప్యం లేకుండా త్వరగా పూర్తి చేయాలి : కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ





దుందిగల్, మేజర్ న్యూస్ : సిసి రోడ్డు నిర్మాణ పనులలో జాప్యం లేకుండా త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ సంబంధిత అధికారులకు సూచించారు. బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మునిసిపాలిటీ దుండిగల్ లోని 2వ వార్డు శ్రీ సాయి సంకల్ప కాలనీలో రూ.12 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను వైస్ చైర్మన్ పద్మారావు, స్థానిక కౌన్సిలర్లు జక్కుల క్రిష్ణ యాదవ్, గోపాల్ రెడ్డి, ఆనంద్ కుమార్ తో కలిసి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధికి ఎల్లవేలలా కృషి చేస్తానన్నారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా పని చేస్తానాని అన్నారు. ఈ కార్యక్రమంలో పురపాలక కమీషనర్ కల్వకుంట్ల సత్యనారాయణ, పాక్స్ వైస్ చైర్మన్ నల్తురి క్రిష్ణ, మాజీ సర్పంచ్ కావలి గణేష్, కాలనీ ప్రెసిడెంట్ ఎల్లయ్య, నాయకులు ఈ.శ్రీనివాస్, మల్లేష్, దొంతి మహేష్, ఉప్పరి క్రిష్ణ, డి.వీరాస్వామి, ఆకుల భాస్కర్, కుమార్, స్థానిక నాయకులు, కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మౌలిక వసతులు కల్పించడమే ప్రధాన ధ్యేయం : కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ



దుందిగల్ మేజర్ న్యూస్ : ప్రజలకు మౌలిక వసతులు కల్పించడమే ప్రధాన ధ్యేయంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ పేర్కొన్నారు. బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మునిసిపాలిటీ మల్లంపేట్ లోని 23వ వార్డులో రూ. 42 లక్షల వ్యయంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు, రూ. 25 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను వైస్ చైర్మన్ పద్మారావు, స్థానిక కౌన్సిలర్ మాదాస్ వెంకటేష్ తో కలిసి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు పూర్తి స్థాయి మౌలిక సదుపాయాలను కల్పించి, స్థానికంగా నెలకొన్న ప్రతి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు ఎల్లవేళలా కృషి చేస్తున్నామని అన్నారు. అనంతరం వార్డులోని ప్రజా సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పురపాలక కమీషనర్ కల్వకుంట్ల సత్యనారాయణ, సీనియర్ నాయకులు శామీర్ పేట హనుమంత్ రావు, నిజాంపేట్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరయ ప్రసాద్, దుందిగల్ మునిసిపల్ బీఆర్ఎస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ శామీర్ పేట రంగయ్య, మాజీ ఉప సర్పంచ్ రాఘవేందర్ గౌడ్, మాజీ వార్డు సభ్యులు పురుషోత్తం, బాలకృష్ణ, స్థానిక నాయకులు మాదాస్ నర్సింగ్ రావు, మాదాస్ ఆదిత్య, నాయకులు, కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 11న గచ్చిబౌలిలో రన్ ఫర్ ఎ గర్ల్ చైల్డ్ 8వ ఎడిషన్




హైదరాబాద్, మేజర్ న్యూస్ :సేవా భారతి తెలంగాణ- ఏ నాన్ ప్రాఫిట్ ఆర్గనైజేషన్ (లాభాపేక్షలేని సంస్థ) ఆధ్వర్యంలో ఫిబ్రవరి 11న జరగనున్న రన్ ఫర్ ఎ గర్ల్ చైల్డ్ 2024, 5కే/10కె / 21కే 8వ ఎడిషన్ సన్నాహక పోస్టర్, జర్సీ, మెడల్ ని సేవా భారతి తెలంగాణ అధ్యక్షులు దుర్గా రెడ్డి, ఫ్రీడం ఆయిల్ మార్కెటింగ్ జి.యం చేతన్, గ్లోబల్ డాటా డైరెక్టర్ సప్నా మహేరియ లు బుధవారం నాడు అమీర్‌పేటలోని ఆదిత్య పార్క్ సరోవర్ లో జరిగిన మీడియా సమావేశంలో ఆవిష్కరించారు.కిషోరీ వికాస్ (బాలిక సాధికారత) పై అవగాహన కల్పించేందుకు సేవా భారతి ఆధ్వర్యంలో 11న ఆదివారం నాడు గచ్చిబౌలి స్టేడియం లో ఈ రన్ ఫర్ ఎ గర్ల్ చైల్డ్ ' జరుగుతుందని దుర్గా రెడ్డి, డాక్టర్ సుమలత తెలిపారు. పది వేల మందికి పైగా ఈ రన్ లో పాలు

## 10వేల మందితో రన్ : సేవా భారతి

పంచుకుంటున్నారన్నారు. మురికివాడలు, బస్తీలలోని ఆడపిల్లలకు విద్య, ఆరోగ్య సంరక్షణ, నైపుణ్య అభివృ‌ద్ధి, వృత్తి లో మార్గదర్శకత్వం అందించడానికి తెలంగాణలో సేవా భారతి 363 కిషోరీ వికాస్ కేంద్రాలను నిర్వహిస్తోందని తెలిపారు.2004 లో ప్రారంభించినప్పటి నుండి, ఈ ప్రాజెక్ట్ ఇప్పటికే 15,000 మంది బాలికలను ప్రభావితం చేసింది, ఇది బాలికల సమగ్ర అభివృద్ధిని ప్రోత్సహిస్తుం దని, 2030 నాటికి లక్ష మంది బాలికల జీవితాలను ప్రభావితం చేయడం తమ లక్ష్యమని వారు అన్నారు.ఫ్రీడమ్ ఆయిల్ (జిఇఎఫ్ ఇండియా), గ్లోబల్ డేటా, ఇన్ఫోసిస్, హెల్త్ ఎడ్జ్, జిఇపి మరియు పెగా సిస్టమ్స్ తో సహా అనేక కార్పొరేట్లు సామాజిక భాద్యత లో భాగంగా (సిఎస్ఆర్) ద్వారా ఈ ప్రాజెక్టుకు మద్దతు నిస్తున్నారని తెలిపారు. రన్ లో పాలుపంచుకునేందకు ఆసక్తి గల వారు ఫిబ్రవరి 6వ తేదీ లోవు రిజిస్ట్రేషన్ కు .. మరింత సమాచారం కోసం 9618036965 ద్వారా తెలుసుకోవచ్చని కోరారు.అనంతరం ఫ్రీడం ఆయిల్ మార్కెటింగ్ జి.యం చేతన్, గ్లోబల్ డాటా డైరెక్టర్ సప్నా మహేరియ లు 10 మంది బాలికలను విద్య, జీవిత నైపుణ్యాలు, కౌన్సెలింగ్‌తో సాధికారత పై శిక్షణ ఇస్తున్న సేవా భారతిన వారు అభినందించారు. ఈ రన్ విజయవంతం కావాలని, పది వేల మందికి ఈ శిక్షణ చేరుకోవాలని, ఇందుకు తమ ప్రోతాహం, సహకారం ఉంటుందని తెలిపారు. ఇందుకు యువతి, యువకులు, కుటుంబ సభ్యులు రన్ లో పాలుపంచుకుని మరిత ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు

## నాణ్యత ప్రమాణాలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేయాలి : కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని విజయ నగర్ కాలనీ హైటెన్షన్ లైన్ రోడ్డులో గతంలో ఎనభై లక్షల రూపాయల నిధులు మంజూరై జరుగుతున్న సీసీ రోడ్డు పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా సిసి రోడ్ నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. రోడ్డును మంచిగా లెవెలింగ్ చేసి వర్షపు నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో నిర్మాణ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్వరూపా, రఘుపతి, పోశెట్టిగౌడ్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దక్షిణ భారతదేశంలో ప్రవేశించిన రోల్స్ రాయిస్ స్పెక్టర్




హైదరాబాద్: మేజర్ న్యూస్: మొట్టమొదటి , పూర్తి ఎలక్ట్రిక్ రోల్స్ రాయిస్, స్పెక్టర్, దక్షిణ భారతదేశంలో ప్రవేశించింది. ప్రపంచంలోనే మొట్టమొదటి అల్ట్రా-లగ్జరీ ఎలక్ట్రిక్ రోల్స్ రాయిస్ సూపర్ కూపె స్పెక్టర్ కు ప్రపంచవ్యాప్తంగా అభిమానుల నుంచి విపరీతమైన ఆసక్తి కనిపిస్తుంది. ఈ కార్ల కు డిమాండ్ 2024 వరకు విస్తరించి వుండటం దీనికి సూచిక. 2023లో మునుపటి సంవత్సరంతో పోలిస్తే దక్షిణ భారత దేశం లో విక్రయాలు యువత చేత నడపబడుతున్నాయి.రోల్స్ రాయిస్ యొక్క మహోన్నత చరిత్రలో ఆసక్తిగా ఎదురుచూసిన మోడల్ స్పెక్టర్ రాకను దక్షిణ భారతదేశంలో స్వాగతించడానికి మేము సంతోషిస్తున్నాము. అన్ని రోల్స్ రాయిస్ కార్ల యొక్క సుపరిచితమైన హాల్మార్క్‌లతో, అత్యంత సమకాలీన డిజైన్, ప్రత్యేకమైన ఇంటీరియర్ మరియు తదుపరి స్థాయి ఇంజనీరింగ్ని కలిగి ఉండటంలో స్పెక్టర్ ప్రత్యేకంగా ఉంటుంది. ఇది లగ్జరీలో సరికొత్తగా ఉండాలని కోరుకునే మా యువ, వ్యవస్థాపక ఖాతాదారుల హృదయాలను ఆకర్షించింది. రోల్స్ రాయిస్ యొక్క స్పెక్టర్ దాని సెగ్మెంట్లో వినూత్నమైన, ఏకైక కారు. చెన్నైలో ఈ విశేషమైన మోటరు కారును ప్రదర్శించే అవకాశం లభించినందుకు నేను సంతోషిస్తున్నాను... అని రోల్స్ రాయిస్ మోటర్ కార్స్ చెన్నై డీలర్ ప్రిన్సిపాల్, వాసంతి భూపతి అన్నారు. ప్రపంచంలోని మొట్టమొదటి అల్ట్రా-లగ్జరీ ఎలక్ట్రిక్ సూపర్ కూపే, స్పెక్టర్ నుచెన్నైలో ప్రదర్శించారు. రోల్స్-రాయిస్ యొక్క ఎలక్ట్రిక్ ఫ్యూచర్ను చూసేందుకు ఖాతాదారులు పెద్ద సంఖ్య లో విచ్చేసారు. గత సంవత్సర అక్టోబర్ లో ఈ కారు విడుదల అయినప్పటికి దక్షిణ భారత దేశం లోకి రావటం మాత్రం ఇదే తొలిసారి. భారతదేశంలో ఈ కారు ధర 7.5 కోట్ల (ఎక్స్ షోరూమ్) నుండి ప్రారంభమవుతుంది.

## సిఐ రవికుమార్‌కు స్వర్ణ కార సంఘం శుభాకంక్షలు



వనస్థలిపురం, మేజర్ న్యూస్ః వనస్థ లిపురం సిఐగా బాధ్యతలు స్వీకరించిన రవి కుమార్‌ను తెలంగాణ రాష్ట్ర స్వర్ణ కార సంఘం సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర స్వర్ణ కార సంఘం అధ్యక్షులు బ్రహ్మశ్రీ వింజమూరు రాఘవాచారి, రాష్ట్ర కార్యదర్శి రాగిఫణి సతీష్‌కుమార్, సహాయ కార్యదర్శి పోతకమూరి రమేష్ చారి, సభ్యులు ముత్తోజు బ్రహ్మచారి, లక్ష్మణ్‌చారి, వన్నోజు సాయి ప్రకాష్‌లు సిఐ రవికుమార్‌కు పుష్పగుచ్చాలు అందజేసి శాలువాతో సత్కరించారు.

## రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి : శేరి సతీష్ రెడ్డి



కూకట్ పల్లి మేజర్ న్యూస్:కూకట్ పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసి రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి విజయం కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ యువ నేత రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా చేపట్టిన భారత్ జూడో న్యాయ్ యాత్రకు సంబంధించిన వాహనాల స్టిక్కర్ను శేరి సతీష్ రెడ్డి బుధవారం ఆవిష్కరించారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి రాహుల్ గాంధీ చేపడుతున్న భారత్ జోడో న్యాయ యాత్ర ను అన్ని వర్గాల ప్రజలు ఆదరిస్తున్నారని చెప్పారు. కూకట్ పల్లి లో కూడా కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంజీవరావు, అరవింద్ రెడ్డి, కొమ్ము బాబు, సతీశ్, రావుఫ్, రాజ్ కుమార్, కిట్టు ,తదితరులు పాల్గొన్నారు.

## ఫీల్‌ఖానాలో మహదేవ్ దేవాలయంలో అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలి- బజరంగ్ సేనా రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మణ్‌రావు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃగోషామహల్ నియోజకవర్గంలోని ఫీల్‌ఖానాలోగల మహదేవ్ దేవాలయంలో అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నందున,అట్టి నిర్మాణాలను అడ్డుకోవాలంటూ బుధవారం బజరంగ్ సేనా రాష్ట్ర అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మణ్‌రావు ప్రత్యేకంగా దేవాదాయ శాఖ కమీషనర్ అనిల్‌కుమార్‌నుకల్సి ఫిర్యాదు చేశారు. దేవాలయ స్థలాన్ని కాపాడవల్సిన బాధ్యత దేవాదాయ శాఖ అధికారులదేనని,దేవాలయ స్థలంలో అక్రమ నిర్మాణాన్ని అడ్డుకోవాలన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా : బండి రమేష్



కూకట్ పల్లి మేజర్ న్యూస్, కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని ప్రతి కాలనీ, బస్తీలలో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని స్థానిక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ పేర్కొన్నారు. బుధవారం బస్తీ సమస్యలపై బాలానగర్ డివిజన్ ఐడిపిఎల్ ఇందిరానగర్ బస్తి కమ్యూనిటీ హాల్లో జరిగిన సమావేశానికి కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా బస్తీ వాసుల సమస్యలు విని పరిష్కారం దిశగా, సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గొట్టి ముక్కల వెంకటేశ్వరరావు, ఏ బ్లాక్ అధ్యక్షులు పి నాగిరెడ్డి, తెలంగాణ స్టేట్ మహిళా అధ్యక్షులు పుష్ప రెడ్డి, మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి, మోహన్ రెడ్డి, లక్ష్మయ్య, డివిజన్ అధ్యక్షులు మధు గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టే ప్రసన్నకుమార్, ఎడ్ల మోహన్ రెడ్డి, ఆకుల నరేందర్, మేకల రమేష్, కుక్కల రమేష్, మాధురి రాము, మహేందర్, శివ తదితరులు పాల్గొన్నారు.

## బల్కంపేట ఏల్లమ్మ దేవాలయంలో శ్రీశతచండీ యాగ సహిత మహా కుంభాభిషేకం పూజలో పాల్గొన్న ఎం.బి. కృష్ణా యాదవ్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃబల్కంపేట్‌లోని చారిత్రాత్మకమైన శ్రీ ఏల్లమ్మ -పోచమ్మ దేవాలయంలో నిర్వహిస్తున్న శ్రీశత చండీ యాగ రహిత మహాకుంభాభిషేకం మహోత్సవ వేడుకల్లో టి.జి.ఓ.హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మన్నే బోయిన కృష్ణా యాదవ్,రాష్ట్ర దేవాదాయ శాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కె. కృష్ణమాచారిలు ప్రత్యేకంగా అమ్మవారిని దర్శించుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ సి.ఈ.ఓ. నాగరాజు,దేవస్థానం చైర్మన్ కె. సాయిబాబా గౌడ్,ధర్మకర్తలు,ఆంజనేయులు యాదవ్,యాదగిరి యాదవ్‌లు అమ్మవారి శేష వస్త్రంతో ఘనంగా సత్కరించి ఆశీర్వదించి, ప్రసాదాలను అందజేశారు.

## వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని నాలా పనులను వేగవంతం చేయాలి

### ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :రాబోయే వర్షాకాలన్ని దృ్‌ఎష్టిలో పెట్టుకొని నాలప్రక్షాళన పనులను వేగవంతం చేయాలని జిహెచ్ఎంసి అధికారులకు ఎమ్మెల్యే మాధవరం కృ్‌ఎష్ణారావు ఆదేశించారు. కూకట్ పల్లి రంగదాముని చెరువు నుండి ప్రవహించే వర్షపు నీరు, డ్రైనేజీ నీరు స్వాన్ లేక్ మీదుగా కూకట్ పల్లి నాలాలో కలిసే మార్గంలో నాలా సరిగా లేకపోవడం వలన భారీ వర్షాలు కురిసిన సమయంలో గత రెండు సంవత్సరాలుగా స్వాన్ లేక్ అపార్ట్మెంట్లోని వర్షం నీరు చేరి దాదావు 200 కార్ల వరకు మునిగిపోయాయి. అదేవిధంగా ఈ నాల నుండి వచ్చే వర్షపు నీరు వలన కూకట్ పల్లి డిపో వద్ద నీరు నిలిచిపోవడంతో బస్సుల రాకపోకలకు ఇబ్బందులు కలిగే విషయం గత రెండు సంవత్సరాలుగా చూస్తూనే ఉన్నామన్నారు. రంగదాముని చెరువు నుండి కూకట్ పల్లి డిపో వరకు ఇరిగేషన్ అధికారులు, ఎమ్మార్వో , జిహెచ్ఎంసి అధికారులు సమన్వయం చేసుకొని మార్కింగ్ ఏర్పాటు చేసి వీలైనంత త్వరగా పనులు ప్రారంభించి రాబోయే వర్షాకాలంలో నాలా పనులను పూర్తిచేయాలని అధికారులకు ఎమ్మెల్యే మాధవరం కృ్‌ఎష్ణారావు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో స్వామి, టౌన్ ప్లానింగ్ సిపి ఉమాదేవి, ఏసిపి మలేశ్వర్, ఇరిగేషన్ ఈఈ నారాయణ ,మాజీ కార్పొరేటర్ బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణ పనులలలో నాణ్యత పాటించండి : ఎమ్మెల్యే కేపీ.వివేకానంద



కొంపల్లి మేజర్ న్యూస్ : రోడ్డు విస్తరణ పనులలలో నాణ్యత పాటించి, త్వరితగతి నా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఎమ్మెల్యే కేపీ.వివేకానంద పేర్కొన్నారు. బుధవారం జాతీయ రహదారి 44 – రాష్ట్ర రహదారి 6 లను కలువుతూ కొంపల్లి చౌరస్తా నుంచి బహదూర్ పల్లి వరకు చేపడుతున్న రోడ్డు విస్తరణ పనులను కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ నిత్యం వేలాది మంది ప్రయాణించే ఈ రోడ్డు మార్గ విస్తరణ పనులు పూర్తయితే వాహనదారులకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే హైదరాబాద్ నగరంతోపాటు శివారు మున్సిపాలిటీలలో మౌలిక వసతులను కల్పించడం ద్వారా అన్ని కాలనీలు, బస్తీలు ఎంతో అభివృ్‌ఎద్ధి చెందాయన్నారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, వైస్ చైర్మన్ గంగయ్య నాయక్, కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేరాల కట్టడికి పోలీసుల వినూత్న ప్రచారం

- శ్రీ సాయి చైతన్య హైస్కూల్‌లో సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన
- విద్యార్థులు వీలైనంత వరకు మొబైల్‌కు దూరంగా ఉండాలి : సీఐ ఆంజనేయులు





అల్లాపూర్, మేజర్‌న్యూస్ : నేరాలు అదుపు చేసేందుకు అల్లాపూర్ పోలీస్ స్టేషన్ పోలీసులు ప్రత్యేక నజార్ పెట్టారు. స్కూల్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నారు. విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించాలని కూకట్‌పల్లి నియోజకవర్గం, అల్లాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీ వివేకానంద నగర్‌లో శ్రీ సాయి చైతన్య హైస్కూల్‌లో స్కూల్ కరస్పండెంట్ మునిని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విద్యార్థులకు నేరాలపై అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సీఐ ఆంజనేయులు హాజరయ్యారు. సీఐ మాట్లాడుతూ విద్యార్థులు వీలైనంత వరకు మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండాలని, విద్యాపరమైన విషయాలు, సమాచార సేకరణ కోసం మాత్రమే ఫోన్లను వినియోగించుకోవాలని సూచించారు. అపరిచిత వ్యక్తుల నుంచి ఫోన్‌కాల్స్, మేసేజ్‌లపై అప్రమత్తంగా ఉండాలని, ఫేస్‌బుక్, వాట్సప్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా వేదికల్లో విద్యార్థులు, యువతలపై వేధింపులు జరుగుతున్నాయని సీఐ పేర్కొన్నారు. అటువంటి వాటిని వినియోగించవద్దని, ఎవరికైనా బెదిరింపులు, అసభ్య మెసేజ్‌లు వస్తే సైబర్‌క్రైం విభాగానికి ఫిర్యాదు చేస్తే పరిష్కరిస్తామని సీఐ పేర్కొన్నారు. అలాగే స్త్రీల రక్షణ కోసం షీ టీమ్స్ తీసుకునే చర్యలు, అండదండలపై విద్యార్థునుల్లో అవగాహన పెంచుకోవాలలి అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో సైబర్ ప్రతిజ్ఞ చేయించారు. నేరాలపై కళ్లెం వేసేలా పోలీసులు తీసుకుంటున్న ప్రత్యేక చొరవపై విద్యార్థులు ప్రశంసల జల్లులు వెల్లువెత్తుతున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## బల్కంపేట ఎల్లమ్మ ఆలయంలో పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే తలసాని



సనత్‌నగర్, మేజర్‌న్యూస్: బల్కంపేట ఎల్లమ్మ ఆలయంలో నిర్వహిస్తున్న కుంభాభిషేకం పూజలలో మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ బుధవారం పాల్గొన్నారు. ప్రతి 12 సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే కుంభాభిషేకం సందర్భంగా గత నాలుగు రోజుల నుండి శత చండీయాగం, హోమాలు నిర్వహిస్తున్నారు. బుధవారం పూజలలో పాల్గొనేందుకు వచ్చిన ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు ఆలయ పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. పూజలలో పాల్గొన్న అనంతరం వేదమంత్రాలతో పండితులు ఆయనకు ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నామన శేషకుమారి, ఆలయ చైర్మన్ సాయిబాబా గౌడ్, ఈఓ నాగరాజు, బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు హన్మంతరావు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యతకి మారు పేరుగా ఇండియన్ సిల్క్స్



సోమాజిగూడ/మేజర్ న్యూస్:నాణ్యతకు మారుపేరుగా ఇండియన్ సిల్క్ గ్యాలనీలోని వస్త్రాలు సిల్మార్కో చేనేతకళాకారుల ప్రతిభకు తార్కాణంగా నిలుస్తున్నాయని, ప్రతిఒక్కరూ చేనేతవస్త్రాలను ధరించాలని తెలంగాణా బీజేపీ మైనార్టీ మోర్చా వైస్లెసిడెంట్, ఫ్యాషన్ డిజైనర్ ఆల్క మనోజ్ అన్నారు. బుధవారం శ్రీనగర్కాలనీలోని సత్యసాయి నిగమాగమంలో ఇండియన్ సిల్క్ గ్యాలరీ పేరిట ఏర్పాటుచేసిన చేనేత ఎగ్జిబిషన్ను ఆమె సందర్శించి వస్త్రాలను తిలకించారు. ఇక్కడి చీరలు చాలా ఆకర్షనీయంగా ఉన్నాయని, చేనేతకారుల ప్రతిభను ప్రశంశించారు. దేశంలోని ప్రముఖ నగరాలకు చెందిన చేనేత కళాకారులు వారి ఉత్పత్తులను సుమారు 80 స్టాల్స్ ఏర్పాటుచేశామని, ఫిబ్రవరి 3 వరకూ ఈ ఎగ్జిబిషన్ వినియోగదారులకు అందుబాటులో ఉంటుందని ఇండియన్ సిల్క్ గ్యాలరీ నిర్వాహకులు శ్రీనివాసరావు తెలిపారు.

సూర్య
సబ్-ఎడిటర్స్ కావలెను
'సూర్య' దినపత్రిక హెడ్ ఆఫీస్‌లో పని చేయుటకు
సబ్-ఎడిటర్స్ మరియు పేజ్ డిజైనర్స్ కావలెను
సంప్రదించవలసిన ఫోన్ నెం.
9494662279
మేనేజర్ - హెచ్ఆర్
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

## ఫిబ్రవరి 16న జరిగే గ్రామీణ భారత్ బంద్ సమ్మె కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి: టిఎన్టీయుసి

### - వాల్ పోస్టర్లను,కరపత్రాలను విడుదల చేసిన తెలుగుదేశం పార్టీ జాతీయ పోలిట్ బ్యూరో సభ్యులు బక్కిని నరసింహులు





హైదరాబాద్ ,మేజర్ న్యూస్ ప్రతినిధి : ఫిబ్రవరి 16న జరిగే గ్రామీణ భారత్ బంద్ సమ్మె కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలంగాణ తెలుగుదేశం పార్టీ అనుబంధ కార్మిక సంఘం అయిన, టిఎన్టీయుసి పిలుపునిచ్చింది. ఈ మేరకు బుధవారం హైదరాబాద్ లోని ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ లో...టిఎన్టీయుసి ముఖ్య నాయకుల సమావేశం రాష్ట్ర అధ్యక్షుడు ఎంకే బోసు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులు గా తెలుగుదేశం పార్టీ జాతీయ పోలిట్ బ్యూరో సభ్యులు బక్కిని నరసింహులు,రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి రాజునాయక్ హాజరయ్యారు. కేంద్ర రాష్ట్ర కార్మిక సంఘాల ఐక్యవేదిక నిర్ణయించారు. అలాగే సంబంధిత వాల్ పోస్టర్లను కరపత్రాలను బక్కిని నరసింహులు విడుదల చేశారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాన్ని ఖండిస్తూ ..ఫిబ్రవరి 16వ తేదీన దేశవ్యాపిత కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బంద్ ను నిర్వహించాలని తెలుగుదేశం పార్టీ జాతీయ పోలిట్ బ్యూరో సభ్యులు బక్కిని నరసింహులు పేర్కొన్నారు. ఈ సమావేశంలో వివి రత్నాకర్ రావు,ఏ.బి ఆర్ మోహన్ రావు, ప్రసాద్ ముక్కాల (బాబాయ్), వై.జగదీష్,కె.రాంబాబు,పుణ్యకోటి శాస్త్రి, రాఘవులు, బిఆర్ సుబ్రహ్మణ్య రావు, బివి సుబ్బారావు, కే.కనక రత్నం,డి.రాములు,కే.శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సాహిత్య సృజనలో మేటి సుతారపు వెంకటనారాయణ



'ఆనందలహరి' గేయాల సంకలనాన్ని సుతారపు వెంకటనారాయణ రచించారు.దీనిలో 67 గేయాలున్నాయి(91పేజీలు). బాలల కోసం రాసిన కవిత్వం ఇది.బడి అంటే బంగారు బాట అని సహజీవనం, క్రమశిక్షణతో సామజిక అవగాహన పెంచుకోవాలని కవి సూచిస్తున్నాడు (పే29). మబ్బుల లోన దాగి మనసును మురిపించే వాన పై కవి బాలలకు వివరించాడు(పే40).చిట్టిపాపలు ఇంటికి అందం అంటూ అందాలను వివరించాడు కవి(పే51).కాకతీయ శిల్పకళ,సర్వాయి పాపన్న సాహసం ను స్ఫూర్తిగా భువనగిరిని వివరించారు(పే61).మన జెండా సహజీవనాన్ని బోధిస్తుందని సుతారపు పేర్కొన్నారు(పే71)..సూర్యాపేట జాజిరెడ్డిగూడెం కవి స్వస్థలం.నేడు నగరంలో వారాసిగూడలో ఉంటున్నారు.ప్రభుత్వ ఉపాధ్యాయునిగా నల్గొండజిల్లాలో పనిచేస్తున్నారు.మనసు లిపి,కరోనా కదలికలు,అక్షరలహరి,ఆనందలహరి -వీరి కలం నుండి జాలువారిన సాహిత్యపుస్తకాలు. సహృదయుడు సుతారపు సాహిత్యంలో తనదైన ముద్రవేస్తూ ముందుకు సాగుతున్నారు! -ముషీరాబాద్,మేజర్‌న్యూస్

## తెలంగాణ చేనేతను పరిరక్షించండి

### మంత్రి తుమ్మలను కోరిన దాసు సురేష్



హైదరాబాద్, మేజర్ న్యూస్: ఇటీవల పోచంపల్లిలో ఎన్ఫోర్స్మెంట్ అధికారులు స్థానిక దుఃఖానదారులపై జరిపిన దాడులను బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేష్ చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్రావు దృ్యాఎష్టికి తీసుకెళ్లారు. మోసపూరిత ప్రకటనలతో వందలకోట్ల రూపాయల నకిలీ చేనేత వస్త్రాల వ్యాపారాలు చేసే కార్పోరేట్ సంస్థలను వదిలేసి చిన్న చిన్న దుఖానాలు నిర్వహించే వ్యాపారస్తులపై అధికారులు విరుచుకుపడటం తగదన్నారు. కార్పోరేట్ సంస్థలతో పోటీని తట్టుకోలేక గడచిన 9 ఏళ్లలో మృ్యాఎత్యువాత పడ్డ 350 మంది చేనేత కుటుంబాలను ప్రభుత్వం పదిలక్షల ఎక్స్గ్రేషియా, సొంత ఇంటిని ఇప్పించి అండగా నిలవాలన్నారు.. తెలంగాణలో చేనేత సిల్క్ వస్త్రాలకు విధిగా సిల్క్ మార్క్ హ్యాండ్లూమ్ మార్క్ వినియోగించేలా అధికారులను ఆదేశించాలన్నారు.. వినియోగదారులకు చేనేతపై నమ్మకం కలిగేలా ప్రతీజిల్లాలో తెలంగాణ చేనేత దుఖానాలను ఏర్పాటుచేయాలన్నారు. త్వరలోనే నల్గొండ వరంగల్ కరీంనగర్ మహబూబ్ నగర్ జిల్లాల మంత్రులతో సమీక్ష నిర్వహిస్తామని మంత్రి తుమ్మల దాసు సురేష్ కు హామీ ఇచ్చారు.

## యువతి అదృశ్యం

జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి31): యువతి అదృశ్యమైన సంఘటన బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచే సుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. బాలాపూర్ మండలం, ఎర్రకుంట, జమ్ జమ్ కాలనీకి చెందిన మహమ్మద్ జబ్బార్ కు ఐదుగురు కుమార్తెలు,ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈనెల 30న సుమారు 5:గంటల సమయంలో తన మూడవ కుమార్తె సాదియా తబస్సుమ్ 21 సంవత్సరాలు. ఇంటిలో ఎవరికి సమాచారం ఇవ్వకుండా ఇంటి నుండి వెళ్ళిపోయింది. ఆమె గురించి కుటుంబ సభ్యులు చుట్టుపక్కల ప్రాంతాలలో బంధువులలో వెతికిన ఫలించలేదు.అయితే మంగళవారం ఉదయం తన కూతుర్ని ఏదో ఒక పని విషయంలో మందలించినందుకే ఇంటి నుండి వెళ్లిపోయి ఉండవచ్చని కుటుంబ సభ్యుల అనుమానం. కావున తగు చర్యలు తీసుకోవాలని బాలాపూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు మేరకు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## మండల పశువైద్య కేంద్రాన్ని ఏడి కృష్ణయ్య ఆకస్మిక తనిఖీ

కందుకూరు, మేజర్‌న్యూస్ ( జనవరి 31): కందుకూరు మండలంలో కందుకూరు గ్రామ పశువైద్య కేంద్రాన్ని బుధవారం పశు సంవర్ధక శాఖ ఏడి డాక్టర్ కృష్ణయ్య ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం పలు రికార్డులను పరిశీలించారు. పాడి పశువులకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకుకుని, పశువులకు మెరుగైన సేవాలను అందించాలని ఆదేశించారు. కార్యక్రమంలో పశువైద్య అధికారులు డాక్టర్ రేవతి, డాక్టర్ షాహిన్, డాక్టర్ సంధ్యారాణి, సిబ్బంది వసంత , సామయ్య, జంగయ్య, రమేష్, మాధవి, కదిర్,అప్సర్, ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

## బల్దియా సర్కిల్-12 టౌన్ ప్లానింగ్ ఆధ్వర్యంలో మాసబ్‌ట్యాంక్

### -ఏ.సి.గార్డ్స్ ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాల కూల్చివేత



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః బల్దియా నియమ నిబంధనలకు వ్యతిరేకంగా అక్రమంగా మూడునుంచి ఐదు అంతస్థులమేరకు అక్రమంగా నిర్మాణాలను చేపట్టిన అధునీక భవనాలను బుధవారం మెహిదీపట్నం సర్కిల్-12 టౌన్ ప్లానింగ్ ఏ.సి.పి.కృష్ణామూర్తి ఆధ్వర్యంలో మాసబ్‌ట్యాంక్,ఏ.సి. గార్డ్స్ ప్రాంతాల్లో సర్కిల్ టౌన్ ప్లానింగ్ సెక్షన్ ఆఫీసర్ నర్సింగ్‌రావు నేతృత్వంలో అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. ఈ సందర్భంగా జె.సి.బి.తో పలు గోడలకు తూట్లు పొడవమేగాక, గదులనుకూడ కూల్చివేశారు. ఈ కూల్చివేత కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ తరపున మోహన్‌కుమార్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సాధించిన గాయని రుక్మిణి..

ముషీరాబాద్ / మేజర్ న్యూస్‌రుక్మిణి మ్యూజికల్ ఈవెంట్స్ గానామృ్యాఎతం సీజన్ 5 కార్యక్రమంగా 12గంటలు నాన్ స్టాప్ గా పాటలు పాడారుగాయని రుక్మిణి.తోటి గాయనీ గాయకులతో కలసి ఆమె మధురమైన సినీ గీతాలను ప్రతిభావంతంగా ఆలపించారు.కమల శాస్త్రి/మోక్ష/బింగి నరేందర్ గౌడ్/ప్రభాకర్ శాస్త్రి/వెంకట్రావ్/సింసన్/వేణుగోపాలరావు..అతిథులుగా హాజరయ్యారు.వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స ను గాయని రుక్మిణి సాధించారు.రికార్డ్స సర్టిఫికేట్ ను బింగి నరేందర్ గౌడ్ ప్రదానం చేశారు.20మంది గాయనీ గాయకులు రుక్మిణి తో కలసి పాడారు.రాధా కుమారి జయ లక్ష్మి పరిమళ కొండల రావు శ్రీనివాస్ చందు చిన్ను కుమారస్వామి శ్రీరంగం ప్రసాద్ మోహనరావు లు సహాగానం లో పాల్గొన్నారుతూపురాణి - ఆసూరి మరింగంటిల స్ఫూర్తి తో రుక్మిణి ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది.ఈ కార్యక్రమం త్యాగరాయ గానసభ లో జరిగింది.

## తెలంగాణ స్పీకర్‌ను కలిసిన అబ్దుల్ బారి

జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి31): తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన జల్ పల్లి మున్సిపాలిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ భారీ.

## చెరువులో మునిగి యువకుడి మృతి

మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 31) : చెరువులో మునిగి ఓ యువకుడు మృతి చెందిన సంఘటన బుధవారం మంచాల పోలీస్ స్టేషన్‌లో పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ఐ రవి నాయక్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఆరుట్ల గ్రామానికి చెందిన నూకం మహేందర్ (26) మంగళవారం తన స్నేహితులతో కలిసి ఈత కొట్టడానికి పిసి తండాలోని ఓ చెరువు వద్దకు వెళ్లారు.

## మెరాజ్ కాలనీలో ప్రజలనుంచి ఆర్జీలను స్వీకరించిన కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః టోలిచౌకిలోని మెరాజ్ కాలనీలోగల మజ్లీస్ పార్టీ కార్యాలయంలో కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన స్థానిక ప్రజలనుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానికంగానున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువచ్చి, సమస్యలను పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు.

## అయోధ్యలో అన్నదాన నిర్వహణకోసం బాస్‌కు అనుమతి ఇచ్చిన హనుమాన్ ఘఢీ మహరాజ్ కళ్యాణ్‌దాస్ మహరాజ్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః అయోధ్యలోని శ్రీరామ మందిరంవద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించేందుకు హనుమాన్ ఘఢీ దేవాలయం ఉత్తరాధికార్ కళ్యాణ్‌దాస్ మహరాజ్ తగిన అనుమతిని ఇచ్చినట్లు భాగ్యనగర్ అయ్యప్ప సేవా సమితి ప్రతినిధులు తెలిపారు. ఈ మేరకు అయోధ్యలో ఫిబ్రవరి,20వ తేదినుంచి మార్చి,2వ తేదివరకు ప్రతి రోజు 30వేల మంది భక్తులకు ఉచితంగా అల్పహారం,అన్నదానం,మంచినీటి సేవా కార్యక్రమాలను నిర్వహించేందుకు తగిన అనుమతి లభించిందని బాస్ అధ్యక్షులు కె. రాధాకృష్ణ,ప్రధాన కార్యదర్శి విజయ్‌భాస్కర్,కోశాధికారి రాకేష్‌లు తెలిపారు.

## వన్యప్రాణుల సంరక్షణ ప్రతి పౌరుడు బాధ్యత

### మండల పశువైద్యాధికారి డాక్టర్ రేవతి

కందుకూరు, మేజర్‌న్యూస్ (జనవరి 31): సహజ సంపద, పర్యావరణం, వన్యప్రాణుల సంరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని మండల పశువైద్యాధికారి డాక్టర్ రేవతి అన్నారు. బుధవారం జంతు సంక్షేమ పక్షోత్సవాలలో భాగంగా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మండలంలోని కందుకూరు ఉన్నత పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. సందర్భంగా పశువైద్యాదికారులు షాహిన్ షేక్, సంధ్యారాణి, ప్రధానోపాధ్యాయులు మురళిమనోహర్ చారీ మాట్లాడుతూ... వీధులలో తిరిగేవీధికుక్కలు, పిల్లులు, ఆవులు, తదితర జంతువుల పట్ల కరుణతో వ్యవహరించాలన్నారు.